



# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక

ప్రశ్నించడం మన హక్కు







సంపుటి : 12 సంచిక : 269 పేజీలు :8 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : విశాఖపట్నం బుధవారం 3 జూన్ 2026 వెల : 1/-రూ ॥

VOLUME :12 ISSUE :269 PAGES :8 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : VISAKHAPATNAM WED 3 JUNE 2026 PRICE : 1/- RS

Simultaneously Published form Visakhapatnam,Kakinada,Bapatla,NarasaraoPeta,Ongole,YSR Kadapa,Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari,West Godavari,Eluru,Guntur,SPSR Nellore,Tirupati,Chittor,Kurnool,Anantapur





వివరాలు 2లో..

## అమరావతిపై జగన్ వైఖరి బాధ్యతారాహిత్యం

- వైసీపీ ప్రభుత్వం అమరావతిని అల్లకల్లోలం చేసిందన్న రాంప్రసాద్ రెడ్డి
- అమరావతి రైతుల కుటుంబాలను ఇబ్బందులకు గురి చేశారని మండిపాటు
- అమరావతిని ప్రపంచ స్థాయి రాజధానిగా తీర్చిదిద్దడమే లక్ష్యమని వ్యాఖ్య

పెన్ పవర్ డెస్క్:రాజధాని అమరావతిపై వైసీపీ అధినేత జగన్ అనుసరిస్తున్న వైఖరిపై రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజధాని ప్రాంతంలో పర్యటించిన ఆయన.. అమరావతి గురించి జగన్ చేస్తున్న వ్యాఖ్యలు పూర్తిగా బాధ్యతారా హిత్యమైనవని మండిపడ్డారు. ప్రపంచ స్థాయి రాజధానిని ఐదేళ్ల పాలనలో అల్లకల్లోలం చేసింది

- మిగతా 2లో



## తిరుపతి కేంద్రంగా రైల్వే డివిజన్.. పాత డిమాండ్‌ను కొత్తగా తెరపైకి తెచ్చిన విజయసాయిరెడ్డి

- తిరుపతి కేంద్రంగా ప్రత్యేక రైల్వే డివిజన్ ఏర్పాటు చేయాలని డిమాండ్
- కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్‌కు మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి విజ్ఞప్తి
- 'బాలాజీ రైల్వే డివిజన్' ఏర్పాటు చేయాలన్నది పాత డిమాండ్ అని వెల్లడి
- ప్రస్తుతం తిరుపతి జిల్లా నాలుగు డివిజన్ల పరిధిలో ఉండటంతో సమస్యలు
- ప్రత్యేక డివిజన్‌తో భక్తులకు మెరుగైన సౌకర్యాలు అందుతాయని సూచన

- మిగతా 2లో



## మాజీ సీఐడీ చీఫ్‌పై రఘురామకృష్ణరాజు తీవ్ర ఆగ్రహం..

- ఐపీఎస్ అధికారి సునీల్ కుమార్‌పై రఘురామ ఆగ్రహం
- తనపై అసత్య ఆరోపణలు చేశారని మండిపాటు
- హింసను ప్రేరేపించే వారిపై చర్యలు తీసుకోవడాన్ని ప్రభుత్వానికే వదిలేస్తున్నానని వ్యాఖ్య



పెన్ పవర్ డెస్క్:సీఐడీ మాజీ చీఫ్, సీనియర్ ఐపీఎస్ అధికారి పీవీ సునీల్ కుమార్‌పై ఆంధ్రప్ర దేశ్ అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. భీమవరంలో జరిగిన ఒక సమావేశంలో

- మిగతా 2లో

## ఏలూరులో అగ్ని ప్రమాదం.. ఇద్దరు మహిళలు సజీవదహనం

ఏలూరు జిల్లా వేలేరుపాడులో అగ్ని ప్రమాదం జరిగింది. నిద్రిస్తున్న సమయంలో ఇంటికి మంటలు అంటుకోవడంతో ఇద్దరు మహిళలు సజీవదహనమయ్యారు. వలగాని సావిత్రి (60), పూలమ్మ (65) నిద్రలోనే ప్రాణాలు విడిచారు. తెలంగాణలోని సూర్యాపేట నుంచి పూలమ్మ తన చెల్లిని చూసేందుకు ఏలూరు వచ్చినట్లు తెలుస్తోంది. మంటల ధాటికి ఇల్లూ పూర్తిగా దగ్ధమైంది. ఆ మంటలు వ్యాపించి పొరుగున ఉన్న మరో ఇల్లు కూడా కాలిబూడిదైంది.



## పవన్ కళ్యాణ్ ఇంటి వద్ద ఉద్రిక్తత.. భారీగా పోలీసుల మోహరింపు

- హైదరాబాద్‌లో జనసేన సభకు పోలీసుల అనుమతి నిరాకరణ
- గచ్చిబౌలిలో జరగాల్సిన కార్యక్రమానికి శాంతిభద్రతల కారణాలు
- అనుమతి కోరుతూ జనసేన వేసిన పిటిషన్‌ను కొట్టివేసిన హైకోర్టు
- పవన్ కళ్యాణ్ ఇంటి వద్ద భారీగా మోహరించిన పోలీసులు
- నివాసం వద్దకు చేరుకున్న కార్యకర్తలను అడ్డుకోవడంతో ఉద్రిక్తత

పెన్ పవర్ డెస్క్: హైదరాబాద్‌లో ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ నివాసం వద్ద ఉద్రిక్త వాతావరణం నెలకొంది. జనసేన పార్టీ తలపెట్టిన సభకు పోలీసులు అనుమతి నిరాకరించడంతో, పవన్ తన

- మిగతా 2లో





## తెలంగాణ ఏమైనా మీ అయ్య జాగీరా? రావొద్దనడానికి మీరెవరు

- తెలంగాణలో ఇకపై జనసేన పోటీ చేస్తుందని పవన్ ప్రకటన
- బెదిరింపులకు, హెచ్చరికలకు భయపడే ప్రసక్తే లేదని స్పష్టీకరణ
- చెరువు కబ్జా ఆరోపణలపై సీఎం రేవంత్ రెడ్డికి బహిరంగ సవాల్
- తాను తెలంగాణకు వ్యతిరేకం కాదని, విభజన తీరునే తప్పుపట్టానని వెల్లడి
- అధికారంపై ఆశ లేదు, సమాజంలో మార్పు మాత్రమే లక్ష్యమని ఉద్ఘాటన

పెన్ పవర్ డెస్క్:తెలంగాణ గడ్డతో తనకు రాజకీయాలకు అతీతమైన అనుబంధం ఉందని, ఈ ప్రాంతంపై ఎనలేని ప్రేమ ఉందని జనసేన అధినేత, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఉద్ఘాటించారు. తనపై కొందరు చేస్తున్న విమర్శలు, బెదిరింపుల నేపథ్యంలో ఆయన మంగళవారం హైదరాబాద్‌లోని తన నివాసంలో ఏర్పాటు చేసిన

- మిగతా 2లో

## "ధైర్యముంటే నన్ను అరెస్ట్ చేసుకోండి"..

### ధర్నాకు అనుమతి నిరాకరణపై మమతా బెనర్జీ ఫైర్!

- కోల్‌కతాలో ధర్నాకు పిలుపునిచ్చిన మమతా బెనర్జీ
- ధర్నాకు అనుమతి నిరాకరించిన పోలీసులు
- అనుమతి ఇవ్వకపోయినా ధర్నా నిర్వహిస్తామన్న మమత



పెన్ పవర్ డెస్క్:పశ్చిమ బెంగాల్ మాజీ ముఖ్యమంత్రి, తృణమూల్ కాంగ్రెస్ అధినేత్రి మమతా బెనర్జీ బీజేపీ ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు. కోల్‌కతాలో తాను చేపట్టబోయే ధర్నాను అడ్డుకోవాలని చూస్తే ఊరుకోబోమని హెచ్చరించారు. ధైర్యముంటే నన్ను అరెస్ట్ చేసుకోండి అంటూ

- మిగతా 2లో

## పవన్ ను తెర వెనుక నుండి ఎవరో వ్యక్తులు నడిపిస్తున్నారు



- పవన్ కళ్యాణ్ పై మహేష్ కుమార్ గౌడ్ ఆసక్తికర వ్యాఖ్యలు
- నటుడిగా పవన్ ను ఇష్టపడతామన్న మహేష్ గౌడ్
- రాజకీయపరంగా వ్యతిరేకిస్తామని వెల్లడి

పెన్ పవర్ డెస్క్:ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం, జనసేన అధినేత పవన్ కల్యాణ్‌ను ఉద్దేశించి టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు రెండు రాష్ట్రాల రాజకీయ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారాయి. పవన్ కల్యాణ్‌పై తనకు ఉన్న వ్యక్తిగత అభిమానానికి, రాజకీయాలకు

- మిగతా 2లో

## తెలుగు జాతి ఎప్పుడూ ఒక్కటే

### తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన చంద్రబాబు

- రెండు తెలుగు రాష్ట్రాలు అభివృద్ధిలో పోటీ పడాలన్న చంద్రబాబు
- హైదరాబాద్, అమరావతి ప్రపంచంలోనే అత్యుత్తమ నగరాలుగా ఎదగాలని ఆకాంక్ష
- రెండు రాష్ట్రాలు కలిసికట్టుగా పని చేయాలని పిలుపు

- మిగతా 2లో



# పంచ పాండవులు..!

## ఎడిటర్ వ్యూ

### మీ జాగీరా?

జనసేన అధినేత పవన్ కల్యాణ్ స్పష్టమైన ప్రకటన చేశారు. జనసేన తెలంగాణలో ఉంటుందని, ఇక్కడ ఎన్నికల్లో పోటీ చేస్తామని పవన్ కల్యాణ్ చెప్పారు. ఎన్నికల్లో దేశంలో ఎవరైనా, ఎక్కడైనా పోటీ చేయవచ్చని చెప్పారు. అంతేకాదు తాను తెలంగాణలో సమస్యలపై పర్యటిస్తానని కూడా పవన్ కల్యాణ్ స్పష్టమైన ప్రకటన చేశారు. ఎక్కడ ఏ సమస్య ఉన్నా తెలంగాణలో పర్యటించడానికి తాను సిద్ధమని పవన్ కల్యాణ్ తెలిపారు. తాను భయపడి వెనక్కు వెళ్లే వాడిని కానన్న పవన్ కల్యాణ్ తనకు తెలంగాణ నేల అంటే ఎంతో ఇష్టమని అన్నారు.

తెలంగాణలో అనేక మంది ఆంధ్ర కాంట్రాక్టర్లు పనిచేస్తున్నారని, అనేక మంది పత్రికాధిపతులు ఇక్కడే తమ కార్యాలయాలను నడుపుతున్నారని, వారిపైన లేని ఆంక్షలు తనపైన ఎందుకని పవన్ కల్యాణ్ అన్నారు. ఇలాగయితే పరిశ్రమలు తెలంగాణకు ఎలా వస్తాయి? అని పవన్ కల్యాణ్ ప్రశ్నించారు. తెలంగాణలో కొందరు కావాలని ఈ రగడ సృష్టిస్తున్నారని పవన్ కల్యాణ్ మండిపడ్డారు. ఇటువంటి బెదరింపులకు తాను భయపడేది లేదని చెప?పరు. తాను కేసీఆర్, రేవంత్ రెడ్డి గురించి ఏనాడైనా మాట్లాడానా? అని పవన్ కల్యాణ్ నిలదీశారు.

**ఏపీ వాళ్లను అనలేదా?**

తాను కోనసీమ కొబ్బరి చెట్లు తెలంగాణ వాళ్ల దిష్టి తగిలి మాడిపోయాయని అంటున్నారని, అలాగయితే ఆంధ్రప్రజలపై కొందరు ఎంత విషం చిమ్మారని అన్నారు. తెలంగాణ దేశంలో అంతర్భాగం అన్న విషయాన్ని మర్చిపోవద్దని పవన్ కల్యాణ్ అన్నారు. వైఎస్ హయాంలో ఇలాగే ఎగిరిన కొందరు ఎగిరితే తన్ని తగిలేశారని పవన్ కల్యాణ్ గుర్తు చేశారు. తాను తెలంగాణలో గొడవలు సృష్టించడానికి రాలేదని అన్నారు. ఈ రగడ వెనక ఎవరున్నారో తనకు తెలుసునన్న పవన్ కల్యాణ్ ఉపాధి, ఉద్యోగ అవకాశాలు గురించి మాట్లాడితే తప్పు పడతారా? అని పవన్ కల్యాణ్ ప్రశ్నించారు. తన ఇంటి అడ్రస్ చెప్పడానికే ఇక్కడ మీడియా సమావేశాన్ని ఏర్పాటు చేశానని చెప్పారు.

### "ధైర్యముంటే నన్ను అరెస్ట్ చేసుకోండి"..

- మొదటి పేజి తరువాయి

పోలీసులకు బహిరంగంగా సవాల్ విసిరారు.

రాష్ట్రంలో ఇటీవలి అసెంబ్లీ ఎన్నికల తదనంతర హింసకు వ్యతిరేకంగా, అలాగే తన మేనల్లుడు, టీఎంసీ నేత అభిషేక్ బెనర్జీపై జరిగిన దాడిని నిరసిస్తూ మమతా బెనర్జీ ఒక భారీ నిరసన ప్రదర్శనకు పిలుపునిచ్చారు. అయితే ఈ ధర్నాకు పోలీసులు అనుమతి నిరాకరించడంతో దీదీ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. "పోలీసులు అనుమతి ఇవ్వకపోయినా మేము కచ్చితంగా ధర్నా నిర్వహించి తీరుతాం. మీ చేతనైతే నన్ను అరెస్ట్ చేసుకోండి" అని సోషల్ మీడియా వేదికగా విడుదల చేసిన ఒక వీడియో సందేశంలో మమతా బెనర్జీ స్పష్టం చేశారు.బీజేపీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి పశ్చిమ బెంగాల్‌లో పరిస్థితులు మరింత దిగజారాయని, ప్రజలు తీవ్ర భయాందోళనల మధ్య బతుకుతున్నారని ఆమె ఆరోపించారు. పోలీసులు కావాలనే తమ టీఎంసీ పార్టీని బలహీనపరిచేందుకు, దెబ్బతీసేందుకు ప్రయత్నిస్తున్నారని మండిపడ్డారు. ఇటీవలి ఎన్నికల తర్వాత తమ పార్టీకి చెందిన దాదాపు 12 మంది కార్యకర్తలు ప్రాణాలు కోల్పోయారని, వేలాది మందిని అక్రమంగా అరెస్ట్ చేశారని ఆమె ఈ సందర్భంగా వెల్లడించారు. కొంతమంది నాయకులు తమ స్వార్థ ప్రయోజనాల కోసం పార్టీని వీడినా.. అది టీఎంసీని మరింత బలంగా పునర్నిర్మించడానికే ఉపయోగపడుతుందని వ్యాఖ్యానించారు. కోల్‌కతాలో శాంతియుతంగా, ప్రజాస్వామ్యబద్ధంగా నిరసన తెలిపే హక్కును కాలరాస్తే.. ఈ పోరాటాన్ని దేశ రాజధాని ఢిల్లీకి సైతం తీసుకెళ్లడానికి తాను సిద్ధంగా ఉన్నానని మమతా బెనర్జీ హెచ్చరించారు.

### తెలుగు జాతి ఎప్పుడూ ఒక్కటే

తెలంగాణ రాష్ట్ర 12వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు ఉభయ తెలుగు రాష్ట్రాల ప్రజలకు హృదయపూర్వక శు భాకాంక్షలు తెలియజేశారు. ఎక్స్ వేదికగా ఆయన స్పందిస్తూ... రెండు రాష్ట్రాలు భౌగోళికంగా విడిపోయినప్పటికీ, తెలుగు జాతి ఎప్పుడూ ఒక్కటేనని ఆయన ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలు అభివృద్ధిలో ఒకదానితో ఒకటి పోటీ పడుతూ ముందుకు దూసుకుపోవాలని చంద్రబాబు ఆకాంక్షించారు. రాబోయే రోజుల్లో తెలుగు వారు మరెన్నో విజయాలను సాధించాలనే ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. తెలంగాణ రాజధాని హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి నగరాలు ప్రపంచంలోనే అత్యుత్తమ నగరాలుగా ఎదగాలని తన సందేశంలో పేర్కొన్నారు.

ప్రతి తెలుగు కుటుంబం అభివృద్ధి ఫలాలను అందుకోవాలని, అత్యున్నత జీవన ప్రమాణాలను సాధించాలని ఆకాంక్షించారు. 'వికసిత భారత్ 2047' లక్ష్య సాధన కోసం రెండు రాష్ట్రాలు కలిసికట్టుగా పనిచేస్తూ, తెలుగు వారి ఖ్యాతిని ప్రపంచవ్యాప్తంగా చాటాలని ఆయన పిలుపునిచ్చారు.

### తిరుపతి కేంద్రంగా రైల్వే డివిజన్.. పాత డిమాండ్‌ను కొత్తగా తెరపైకి తెచ్చిన విజయసాయిరెడ్డి

తిరుపతి కేంద్రంగా ప్రత్యేక రైల్వే డివిజన్ ఏర్పాటు చేయాలని మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. ఏటా కోట్లాది మంది భక్తులు సందర్శించే తిరుపతిలో రైల్వే సేవలను మెరుగుపరచాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. ఈ మేరకు కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్‌కు ఆయన ఒక విజ్ఞప్తి చేశారు.తిరుపతి కేంద్రంగా 'బాలాజీ రైల్వే డివిజన్' ఏర్పాటు చేయాలనే డిమాండ్ చాలా కాలంగా ఉందని విజయసాయిరెడ్డి గుర్తుచేశారు. ప్రస్తుతం తిరుపతి జిల్లాలోని రైల్వే స్టేషన్లు... గుంతకల్, విజయవాడ, గుంటూరు, చెన్నై డివిజన్ల కింద ఉన్నాయని, దీనివల్ల అభివృద్ధి పనులకు ఆటంకం కలుగుతోందని తెలిపారు. ఒకే ప్రాంతం నాలుగు డివిజన్ల పరిధిలో ఉండటం వల్ల ప్రయాణికుల నిర్వహణ, భద్రత, మౌలిక సదుపాయాల కల్పనలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని వివరించారు.2024లోనే తిరుపతిని సుమారు 2.5 కోట్ల మంది భక్తులు సందర్శించారని విజయసాయిరెడ్డి పేర్కొన్నారు. ఇంతటి ప్రాముఖ్యత ఉన్న నగరానికి ప్రత్యేక రైల్వే డివిజన్ ఏర్పాటు చేస్తే, లక్షలాది మంది యాత్రికుల అవసరాలపై ప్రత్యేక దృష్టి పెట్టవచ్చని సూచించారు. దక్షిణ కోస్తా రైల్వే జోన్ ఏర్పాటైన నేపథ్యంలో, తిరుపతి డివిజన్ డిమాండ్‌ను కూడా పరిశీలించాలని ఆయన కోరారు.

## పంచ పాండవులు..!

- ద్వారకాతిరుమలలో దర్శనాల దందా..?
- జంట గోపురాల వద్ద ఎవరి హవా..?
- దేవస్థానానికి సంబంధం లేని వ్యక్తులకే ప్రత్యేక అధికారాలా..?
- అంతరాలయ దర్శనాల పేరుతో వేలల్లో వసూళ్లా..?
- ఆలయాన్ని శాసిస్తున్న 'పంచపాండవులు' ఎవరు..?
- విఐపీ దర్శనాల్లో నిబంధనలకు తూట్లు పొడుస్తున్నది ఎవరు..?
- దేవస్థాన ఆదాయానికి గండి పెడుతున్న అదృశ్య శక్తులు ఎవరు..?
- భక్తుల విశ్వాసాన్ని వ్యాపారంగా మార్చుకున్నది ఎవరు..?







**ఇన్వెస్టిగేషన్ నెట్ వర్క్ పెన్ పవర్, ఏలూరు/ ద్వారకా తిరుమల, జూన్ 02:** రాష్ట్రంలోని ప్రముఖ పుణ్యక్షేత్రాల్లో ఒకటైన ద్వారకాతిరుమల శ్రీ వెంకటేశ్వరస్వామి వారి దేవస్థానంలో దర్శనాల వ్యవహారంపై పలు ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ప్రత్యేక దర్శనాలు, అంతరాలయ దర్శనాల పేరుతో కొందరు వ్యక్తులు భారీ మొత్తాల్లో డబ్బులు వసూలు చేస్తున్నారనే ఆరోపణలు భక్తుల నుంచి వినిపిస్తున్నాయి.దేవస్థానానికి అధికారికంగా ఎలాంటి సంబంధం లేని కొందరు వ్యక్తులు ఆలయ పరిసరాల్లో ప్రత్యేక ప్రభావం చూపుతున్నారనే చర్చ భక్తుల్లో జోరుగా సాగుతోంది. జంట గోపురాల పరిసర ప్రాంతాల్లో వీరి హవా నడుస్తోందని, ఆలయ వ్యవహారాల్లో అనధికార జోక్యం పెరిగిందని పలువురు భక్తులు ఆరోపిస్తున్నారు.

**ప్రత్యేక దర్శనాలకు ప్రత్యేక రేట్లా..?**

భక్తుల కథనం ప్రకారం, అంతరాలయ దర్శనం కల్పిస్తామంటూ కుటుంబానికి రూ.5 వేల వరకు, విఐపీ దర్శనాల పేరుతో ఒక్కో వ్యక్తి నుంచి రూ.2 వేల వరకు వసూలు చేస్తున్నారనే ప్రచారం జరుగుతోంది. నగదు రూపంలోనే కాకుండా డిజిటల్ చెల్లింపుల ద్వారా కూడా లావాదేవీలు జరుగుతున్నాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.

**అధికారిక విధానానికి తూట్లు..?**

దేవస్థానం ద్వారా విఐపీ దర్శనాలకు ప్రత్యేక విధానం అమలులో ఉన్నప్పటికీ, అధికారిక రిజిస్టర్‌లో నమోదు లేకుండానే కొందరికి దర్శనాలు కల్పిస్తున్నారనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. భక్తుల వివరాలు నమోదు చేయకుండా నేరుగా అంతరాలయ దర్శనాలకు అనుమతులు ఎలా లభిస్తున్నాయనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి.

**ఎవరి అండదండలు..?**

ఈ వ్యవహారాల వెనుక కొందరు అధికారుల ఆశీస్సులు ఉన్నాయా..? లేక దేవస్థాన వ్యవస్థలోని కొందరి సహకారంతోనే ఈ దందా కొనసాగుతోందా..? అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. దేవస్థాన సిబ్బందికి సంబంధం లేని వ్యక్తులు ఆలయ ఆవరణలో ఇంత స్వేచ్ఛగా వ్యవహరించడం వెనుక అసలు కారణాలేమిటనే ప్రశ్నలు వినిపిస్తున్నాయి.

**'పంచపాండవులు' ఎవరు..?**

ద్వారకాతిరుమలలో ప్రస్తుతం ఐదుగురు వ్యక్తుల బృందం అన్ని వ్యవహారాలను శాసిస్తోందంటూ స్థానికంగా పెద్ద ఎత్తున ప్రచారం జరుగుతోంది. భక్తుల మధ్య వీరిని "పంచపాండవులు"గా వ్యవహరిస్తున్నట్లు సమాచారం. దర్శనాలు, సిఫార్సులు, ప్రత్యేక ప్రవేశాలు, అధికారులతో అనుసంధానం వంటి అంశాల్లో వీరి పాత్ర ఉందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.

**సీసీ కెమెరాల్లో ఏమి నమోదైంది..?**

ఇటీవల ఈ వ్యవహారంపై కొందరు అధికారులు దృష్టి సారించి సీసీ కెమెరా ఫుటేజీలను పరిశీలించినట్లు సమాచారం. కొందరిని మౌఖికంగా హెచ్చరించినట్లు ప్రచారం జరిగినప్పటికీ, పరిస్థితిలో ఎలాంటి మార్పు కనిపించడం లేదని స్థానికులు చెబుతున్నారు.

స్థానికులకు ఒక న్యాయం... దందాలకు మరో న్యాయమా..?

ఆలయ నిబంధనల విషయంలో స్థానిక గ్రామాల భక్తులపై కఠినంగా వ్యవహరిస్తున్న అధికారులు, దర్శనాల పేరుతో జరుగుతున్నట్లు ఆరోపణలు వస్తున్న అక్రమ వ్యవహారాలపై మాత్రం ఎందుకు చర్యలు తీసుకోవడం లేదనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

**సమగ్ర విచారణ జరగాల్సిందే..**

ద్వారకాతిరుమల వంటి ఆధ్యాత్మిక క్షేత్ర ప్రతిష్ఠకు భంగం కలిగించేలా జరుగుతున్నాయంటూ వస్తున్న ఆరోపణలపై దేవాదాయ శాఖ, దేవస్థానం పాలకవర్గం, ఉన్నతాధికారులు సమగ్ర విచారణ చేపట్టాలని భక్తులు డిమాండ్ చేస్తున్నారు. దర్శనాల వ్యవస్థలో పారదర్శకత తీసుకురావడంతో పాటు, దేవస్థాన ఆదాయానికి గండి పడకుండా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

**ఎపిసోడ్-2 లో...**

**"పంచపాండవులు ఎవరు?", "జంట గోపురాల వద్ద ఎవరి హవా?",**

**"అంతరాలయ దర్శనాల వెనుక అసలు మెకానిజం ఏమిటి?"**

**"పెన్ పవర్ " ప్రశ్నించడం మన హక్కు...**

## తెలంగాణ ఏమైనా మీ అయ్య జాగీరా? రావొద్దనడానికి మీరెవరు

- మొదటి పేజి తరువాయి

ప్రెస్ మీట్‌లో ఘాటుగా స్పందించారు. ఇకపై తెలంగాణలో జరిగే ఎన్నికల్లో జనసేన పార్టీ కచ్చితంగా పోటీ చేస్తుందని సంచలన ప్రకటన చేశారు. ఈ నిర్ణయంతో తెలంగాణ రాజకీయాల్లో కొత్త అధ్యాయానికి తెరలేపారు.

ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ మాట్లాడుతూ, "హైదరాబాద్‌లో ఎలా అడుగు పెడతావని, ఇక్కడ నీకేం పని అని కొందరు నన్ను ప్రశ్నిస్తున్నారు. దాడులు చేస్తామని హెచ్చరిస్తున్నారు. తెలంగాణ ఏమైనా వాళ్ల అయ్య జాగీరా? ఇలాంటి బెదిరింపులకు భయపడే వ్యక్తిని నేను కాదు," అని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో ఆంధ్రప్రదేశ్‌లో తనను తిరగనివ్వబోమని బెదిరించినప్పుడు, తన 'వారాహి' వాహనానికి అనుమతులు ఇచ్చి అండగా నిలబడింది తెలంగాణ సమాజమేనని ఆయన గుర్తుచేశారు. జనసేన పార్టీ పుట్టిందే తెలంగాణ నడిబొడ్డున అని, ఈ గడ్డ రుణం తీర్చుకోవాల్సిన బాధ్యత తనకు ఉందని స్పష్టం చేశారు.

**విభజన తీరునే వ్యతిరేకించాను**

తాను ఎన్నడూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు వ్యతిరేకం కాదని పవన్ కల్యాణ్ మరోసారి స్పష్టం చేశారు. "రాష్ట్రాన్ని విభజించిన తీరును మాత్రమే నేను వ్యతిరేకించాను. పార్లమెంట్ తలుపులు మూసి, ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధంగా వ్యవహరించడాన్ని తప్పుపట్టాను. అంతేగానీ, తెలంగాణ ప్రజల ఆకాంక్షను నేను ఎప్పుడూ గౌరవించాను. సామాజిక తెలంగాణ రావాలన్నదే నా ఆకాంక్ష" అని వివరించారు. ఒక విశ్లేషకుడు చేసిన వ్యాఖ్యలతో మొదలైన వివాదాన్ని పట్టుకుని, ప్రెస్ క్లబ్‌లో సమావేశాలు పెట్టి మరీ తనను తిట్టే స్థాయికి కొందరు దిగజారారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

**సీఎం రేవంత్ రెడ్డికి బహిరంగ సవాల్**

తనపై వస్తున్న భూకబ్జా ఆరోపణలపైనా పవన్ కల్యాణ్ తీవ్రంగా స్పందించారు. "హైదరాబాద్‌లో నేను ఒక చెరువును కబ్జా చేశానని ఆరోపిస్తున్నారు. నేను తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి విజ్ఞప్తి చేస్తున్నా. ఆ భూమిని పరిశీలించండి. నేను కబ్జా చేశానని నిరూపణ అయితే, ఒక్క క్షణం కూడా ఆలస్యం చేయకుండా ప్రభుత్వం ఆ భూమిని స్వాధీనం చేసుకోవచ్చు. నాపై చట్టపరమైన చర్యలు కూడా తీసుకోవచ్చు" అని బహిరంగ సవాల్ విసిరారు. తనకు అధికారం మీద ఆశ లేదని, ఏపీలోనే తాను అధికారాన్ని ఆశించలేదని, అలాంటిది తెలంగాణలో ఎందుకు ఆశిస్తానని ప్రశ్నించారు. వ్యవస్థలో మార్పు తీసుకురావడమే తన ఏకైక లక్ష్యమని పునరుద్ఘాటించారు.

**క్షేత్రస్థాయిలోకి జనసేన.. ఇక పోటీయే**

తెలంగాణలో పార్టీని బలోపేతం చేయాలని, ఎన్నికల్లో పోటీ చేయాలని క్షేత్రస్థాయి నాయకులు, కార్యకర్తలు ఎప్పటినుంచో కోరుతున్నారని పవన్ తెలిపారు. "ఇన్నాళ్లూ ఓపిక పట్టాం. ఇకపై ఊరుకునేది లేదు. నేనే స్వయంగా తెలంగాణ అంతటా పర్యటిస్తాను. రాబోయే ఎన్నికల్లో జనసేన పార్టీ కచ్చితంగా పోటీ చేస్తుంది. ఎవరు ఏం చేసుకుంటారో చూసుకోండి" అంటూ తన రాజకీయ ప్రత్యర్థులకు గట్టి హెచ్చరిక జారీ చేశారు. తనను విమర్శిస్తున్న నాయకులు కనీసం ఆదిలాబాద్ అడవుల్లో కూడా పర్యటించి ఉండరని, తనకు తెలంగాణలోని ప్రతి మూల తెలుసని ఆయన అన్నారు. ఈ ప్రకటనతో తెలంగాణ రాజకీయ సమీకరణాలు మారే అవకాశం ఉందని విశ్లేషకులు భావిస్తున్నారు.

## మాజీ సీఐడీ చీఫ్‌పై రఘురామకృష్ణరాజు తీవ్ర ఆగ్రహం..

- మొదటి పేజి తరువాయి

సునీల్ కుమార్ చేసిన వ్యాఖ్యలపై పోలీసులు తక్షణమే విచారణ చేపట్టాలని అన్నారు. తానే స్వయంగా 4,000 ఎస్సీ, ఎస్టీ కేసులపై ఛార్జిషీటు వేయించానని సునీల్ కుమార్ మాట్లాడటంపై రఘురామ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. సీబీ సీఐడీకి, సాధారణ ఎస్సీ-ఎస్టీ అట్రాసిటీ కేసులకు ఎలాంటి సంబంధం ఉండదని... అత్యంత సంచలనమైన కేసులు ఉంటే తప్ప, సీఐడీ పరిధిలోకి 200 కేసులకు మించి తీసుకోవడానికి వీల్లేదని ఆయన స్పష్టం చేశారు.

అలాంటిది 4,000 కేసుల్లో ఛార్జిషీటు వేయించానని సునీల్ కుమార్ బరితెగించి మాట్లాడటం చూస్తుంటే, గతంలో జరిగిన తన కస్టోడియల్ టార్చర్ కేసులో ఆయన పాత్ర ఉందనే విషయం క్లియర్‌గా అర్థమవుతోందని రఘురామకృష్ణరాజు విమర్శించారు. అసలు ఛార్జిషీట్లు వేయించడంలో ఆయనకున్న సంబంధం ఏంటో పోలీసులు తేల్చాలన్నారు. అలాగే ఆ సమావేశంలో ఢిల్లీ నుంచి వచ్చిన జాన్‌మార్క్ అనే వ్యక్తి.. 'వాళ్లను వేసేయాలి, వీళ్లను వేసేయాలి' అంటూ హింసను ప్రేరేపించేలా పిచ్చిపిచ్చిగా మాట్లాడారని ధ్వజమెత్తారు. రాష్ట్రంలో మంచి ప్రభుత్వం ఉన్న వేళ, ఇలా హింసను ప్రేరేపిస్తూ మాట్లాడే వారిపై చర్యలు తీసుకుంటారా లేదా అనేది కూటమి ప్రభుత్వ విచక్షణకే వదిలేస్తున్నానని రఘురామ పేర్కొన్నారు.

## పవన్ కళ్యాణ్ ఇంటి వద్ద ఉద్రిక్తత..

- మొదటి పేజి తరువాయి

ఇంటి వద్ద ప్రెస్ మీట్ నిర్వహిస్తారని ప్రకటించారు. ఈ నేపథ్యంలో ఆయన ఇంటి వద్దకు పెద్ద సంఖ్యలో పార్టీ కార్యకర్తలు, అభిమానులు చేరుకోవడంతో పోలీసులు భారీగా మోహరించి వారిని అడ్డుకున్నారు.

తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని జూన్ 2న గచ్చిబౌలిలోని సంధ్య కన్వెన్షన్ సెంటర్‌లో తెలంగాణ నవ నిర్మాణ సంకల్ప సభ పేరిట ఓ కార్యక్రమం నిర్వహించాలని జనసేన పార్టీ నిర్ణయించింది. సుమారు 2,000 మందితో నిర్వహించే ఈ ఇండోర్ సమావేశానికి అనుమతి ఇవ్వాలని పోలీసులను కోరింది.అయితే, శాంతిభద్రతల సమస్యలు, ట్రాఫిక్ అంతరాయం, తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకల వంటి కారణాలను చూపుతూ సైబరాబాద్ పోలీసులు ఈ సభకు అనుమతి నిరాకరించారు. పోలీసుల నిర్ణయాన్ని సవాలు చేస్తూ జనసేన పార్టీ తెలంగాణ హైకోర్టును ఆశ్రయించగా, అక్కడ కూడా చుక్కెదురైంది. మంగళవారం విచారణ చేపట్టిన ఉన్నత న్యాయస్థానం జనసేన పిటిషన్‌ను కొట్టివేసింది.దీంతో పవన్ కళ్యాణ్ తన నివాసం నుంచే సాయంత్రం 4:30 నుంచి 5:30 గంటల మధ్య మీడియా, పార్టీ నేతలతో మాట్లాడతానని ప్రకటించారు. ఈ సమాచారంతో కార్యకర్తలు జూబ్లీహిల్స్‌లోని ఆయన నివాసానికి తరలిరాగా, పోలీసులు వారిని నిలువరించారు. దీంతో ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ కార్యకర్తలు ఆందోళనకు దిగడంతో అక్కడ కొంతసేపు ఉద్రిక్తత చోటుచేసుకుంది.

## పవన్ ను తెర వెనుక నుండి ఎవరో వ్యక్తులు నడిపిస్తున్నారు

- మొదటి పేజి తరువాయి

మధ్య స్పష్టమైన తేడా ఉందని ఆయన పేర్కొన్నారు.

పవన్ కల్యాణ్‌ను ఒక నటుడిగా తామంతా ఇష్టపడతామని, అయితే రాజకీయ పరంగా మాత్రం ఆయనను తీవ్రంగా వ్యతిరేకిస్తామని మహేష్ కుమార్ గౌడ్ స్పష్టం చేశారు. "పవన్ కల్యాణ్ ఆంధ్ర మూలాలు ఉన్న నాయకుడు. నటుడిగా ఆయనపై మాకు గౌరవం ఉంది, కానీ రాజకీయంగా మేము ఆయనతో విభేదిస్తాం" అని ఆయన వ్యాఖ్యానించారు. అంతేకాకుండా, పవన్ కల్యాణ్ ఆంధ్రప్రదేశ్‌లో ఉపముఖ్యమంత్రిగా ఉన్నప్పటికీ.. ఆయనను తెరవెనుక నుంచి ఎవరో వేరే వ్యక్తులు నడిపిస్తున్నారని ఆరోపించారు.

## అమరావతిపై జగన్ వైఖరి బాధ్యతారాహిత్యం

- మొదటి పేజి తరువాయి

గత వైసీపీ ప్రభుత్వమేనని తెలిపారు. మూడు రాజధానుల పేరుతో రాష్ట్రాన్ని అయోమయంలోకి నెట్టి, రాజధాని నిర్మాణాన్ని అర్థాంతరంగా నిలిపివేసి.. ఇప్పుడు అభివృద్ధిపై నీతులు చెప్పడం విడ్డూరంగా ఉందంటూ జగన్ తీరును ఎండగట్టారు.అమరావతికి భూములు ఇచ్చిన రైతుల విశ్వాసాన్ని దెబ్బతీసి, వేలాది కుటుంబాలను గత వైసీపీ ప్రభుత్వం ఇబ్బందులకు గురిచేసిందని విమర్శించారు. ఐదేళ్లు అధికారంలో ఉండి ఒక్క అడుగు కూడా ముందుకు వేయకుండా, ఇప్పుడు అసత్యాలతో ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని ధ్వజమెత్తారు. రాజధాని అభివృద్ధిని అడ్డుకున్న వారే అవినీతి గురించి మాట్లాడటం హాస్యాస్పదంగా ఉందన్నారు. జగన్ చేసిన విధ్వంసాన్ని సరిదిద్దుతూ, నిలిచిపోయిన పనులను కూటమి ప్రభుత్వం తిరిగి ప్రారంభించిందని వివరించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి అమరావతిని ప్రపంచ స్థాయి రాజధానిగా, రాష్ట్ర గౌరవ ప్రతీకగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా వేగంగా అడుగులు వేస్తున్నాయని స్పష్టం చేశారు. రైతుల ఆకాంక్షలకు అనుగుణంగా రాజధాని నిర్మాణం కొనసాగుతుందని, దీనిపై జగన్ రాజకీయాలు చేయడం మానుకోవాలని మంత్రి హితవు పలికారు.

## పొంచి ఉన్న ప్రమాదం చోద్యం చూస్తున్న అధికారులు....

**నాతవరం,పెన్ పవర్ జూన్ (02)** నాతవరం మండలం వైబి.అగ్రహారం నుండి వి.బి.అగ్రహారం వరకు 11 కె.వి విద్యుత్ స్తంభాలు ఒకే చోట మూడు స్తంభాలు వాలిపోవడంతో రైతులు ఏ సమయంలో ఏం జరుగుతుందోనని ఆందోళన చెందుతున్నట్లు తెలిపుతున్నారు.దీని గురించి విబి.అగ్రహారం గ్రామస్తులు సంబంధిత అధికారులకు నెల రోజులు క్రితం స్తంభాల వాలిపోయాయని ఫిర్యాదు చేసిన వారు ఇప్పటికీ దానిపై దృష్టి పెట్టకపోవడంతో వర్షాకాలంలో ఈదురు గాలులు అధికంగా ఉండడం కూలిపోవడానికి సిద్ధంగా ఉన్నాయని అటువైపు వెళ్లి వ్యవసాయం చేసుకోవటానికి ఇబ్బందిగా ఉందని రైతులు వాపోతున్నారు.తక్షణమే సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని వారు కోరుచున్నారు.




# పెన్ పవర్

## ఉత్తరాంధ్ర

శ్రీకాకుళం । మన్యం । విజయనగరం । విశాఖపట్నం । అనకాపల్లి । అల్లూరి జిల్లా


# ముఖ్యమంత్రి పర్యటనకు ముమ్మర ఏర్పాట్లు

### సాగర్ నగర్‌లో ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్, పోలీస్ కమిషనర్

**విశాఖ దక్షిణం, పెన్ పవర్, జూన్ 02 :** విశాఖ జిల్లాలో జూన్ 8న జరగనున్న ముఖ్య మంత్రి పర్యటన నేపథ్యంలో సాగర్ నగర్‌లోని సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఫర్ ఎనర్జీ ట్రాన్సిషన్ లో జరుగుతున్న ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ ఎం. అభి షిక్త్ కిశోర్, పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చీ మంగళవారం సాయంత్రం పరిశీలించారు. ము ఖ్యమంత్రి పాల్గొననున్న కార్యక్రమాల నిర్వహ ణ, భద్రతా ఏర్పాట్లు, విద్యుత్ సరఫరా నియం త్రణ చర్యలు, కమాండ్ కంట్రోల్ రూమ్ కార్యక లాపాలపై వారు సమీక్ష నిర్వహించి అధికారు లకు అవసరమైన సూచనలు చేశారు. ముఖ్య మంత్రి సందర్శన సందర్భంగా కమాండ్ కంట్రోల్ వ్యవస్థ పనితీరు, విద్యుత్ సరఫరా నిర్వహణ విధానాలను ప్రత్యక్షంగా పరిశీలించనున్న నేప థ్యంలో సంబంధిత అంశాలను క్షుణ్ణంగా పరిశీలించారు.అలాగే వివిధ స్టార్టప్ సంస్థల ప్రతినిధులతో ముఖ్యమంత్రి నిర్వహించనున్న ప్రత్యేక సమావేశానికి సంబంధించిన ఏర్పాట్లపై విద్యుత్ శాఖ మరియు ఇతర అధికారులతో చర్చించారు. ఫోటో ఎగ్జిబిషన్, బోర్డు రూమ్ సమావేశాలు, స్టార్టప్ ఔత్సాహికులతో ముఖా ముఖి కార్యక్రమాల నిర్వహణపై సమీక్షించారు. ఈ పరిశీలనలో ఈపీడీసీఎల్ సీఎండీ ఇమ్మడి పృథ్వీతేజ్, డీసీపీ మణికంఠ, భీమిలి ఆర్డీవో సంగీత్ మాథుర్, ఏసీపీలు, విద్యుత్ శాఖ అధికారులు, రెవెన్యూ శాఖ అధికారులు పాల్గొన్నారు.



## పిల్లలారా , , ప్రభుత్వ బడికి రండి , ,

- ఐదు సంవత్సరాలు నిండిన పిల్లలను ప్రభుత్వ బడిలో చేర్పించండి , ,
- మండల విద్యాశాఖ అధికారులు సిహెచ్ రవీంద్రబాబు.పి అనురాధ



**విశాఖ తూర్పు,పెన్ పవర్, జూన్ 2:**ఐదు సంవత్సరాలు వయస్సు నిండిన బడి ఈడు పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని మానవహారం గా ఏర్పడి ప్రజలకు అవగాహన కల్పించిన చిన్నగదిలి మండల విద్యాశాఖ అధికారులు సిహెచ్ రవీంద్రబాబు.అనురాధ. తోటగరువు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పరిధిలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు,అంగన్వాడీ సిబ్బంది,పెద్దగదిలి అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు టిడిపి తొమ్మిదవ వార్డు ఇన్చార్జి బుడుమూరు గోవిందు.పెద్దగదిలి జంక్షన్లో నిర్వహించిన కార్యక్రమం అనంతరం మండల స్థాయి మధ్యాహ్నం సంబంధించి పోటీలు నిర్వహించి పోటీల్లో పాల్గొన్న వారికి బహుమతులు వారు అందజేశారు.విద్యార్థులతో పాటు ఉపాధ్యాయులు అంగన్వాడి సిబ్బందిబడి ఈడు పిల్లలకు అవగాహన ర్యాలీ మానవహారం నిర్వహించారు. లతో కలిపి కలిసి చిన్నగదిలి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తోటగరువు పరిధిలో ఉన్న మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయలతో కలసి చినగదిలి మండల విద్యాశాఖధికారులు సి.హెచ్. రవీంద్ర బాబు,పి.అనురాధ, స్థానిక అంబేద్కర్ సంఘ అధ్యక్షులు మరియు 9వ వార్డ్ ఇంచార్జ్ బుడుమూరి గోవింద్ తో కలసి ప్రభుత్వ బడిలో ఐదు సంవత్సరాలు నిండిన పిల్లలను చేర్పించటం కోసం ర్యాలీ నిర్వహించి పెదగదిలి అంబేద్కర్ కూడలిలో మానవహారం నిర్వహించడం జరిగింది. మండల స్థాయి మధ్యాహ్న భోజనం సంబంధించి పోటీ నిర్వహించి పోటీలో పాల్గొన్న వారికీ బహుమతి ప్రదానం చేయటం జరిగింది ఈ కార్యక్రమం లో పాఠశాల ఉపాధ్యాయలు సాయికృష్ణ, సింహాచలం,అంగనవాడి సిబ్బంది పాల్గొన్నారు.

## భోగాపురం విమానాశ్రయ అనుసంధాన రహదారుల పనులు వేగవంతం చేయాలి

### విఎంఆర్డిఏ మెట్రోపాలిటన్ కమిషనర్ ఎన్. తేజ్ భరత్




**విశాఖ దక్షిణం, పెన్ పవర్, జూన్ 2:** భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయాన్ని అనుసంధానించే ప్రధాన రహదారుల నిర్మాణ పనులను వేగవంతం చేసి నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని విఎంఆర్డిఏ మెట్రోపాలిటన్ కమిషనర్ ఎన్. తేజ్ భరత్, అధికారుల ను ఆదేశించారు. వచ్చే నెలలో భోగాపురం అంత ర్జాతీయ విమానాశ్రయం ప్రారంభోత్సవానికి సిద్ధమవుతున్న నేపథ్యంలో, ఈ నెల 25 నాటికి బృహత్ ప్రణాళిక కింద చేపడుతున్న ప్రాధాన్య త రహదారులను ప్రజల వినియోగానికి అందు బాటులోకి తీసుకురావాలని సూచించారు.

మంగళవారం విఎంఆర్డిఏ సమావేశ మందిరం లో ప్రణాళిక, ఇంజనీరింగ్, జీవీఎంసీ, జాతీయ రహదారుల విభాగం, రహదారులు–భవనాల శాఖ, జీఎంఆర్ ప్రతినిధులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. జాతీయ రహదారులతో అనుసంధానమయ్యే ప్రధాన కూడళ్ల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారిం చాలని, ప్రయాణికులకు మార్గనిర్దేశం చేసే సూచికలు, సైన్‌బోర్డులు స్పష్టంగా కనిపించేలా ఏర్పాటు చేయాలని ఆదేశించారు.నగరం నుం చి విమానాశ్రయానికి వెళ్లే ప్రయాణికులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సమయానికి చేరుకునేలా రహదారి మార్గాలను రూపొందిం చాలని సూచించారు. అలాగే నగరవాసులతో పాటు ఇతర ప్రాంతాల నుంచి వచ్చే ప్రయాణికు లు కూడా సులభంగా విమానాశ్రయానికి చేరుకునే విధంగా ప్రత్యేక రోడ్ మ్యాప్‌లు సిద్ధం చేసి వాటిపై విస్తృత ప్రచారం నిర్వహించాలని చెప్పారు.సమావేశంలో ప్రస్తుతం కొనసాగు తున్న రహదారి నిర్మాణ పనుల పురోగతిని అంశాల వారీగా సమీక్షించారు. కార్యక్రమంలో అడిషనల్ కమిషనర్ దాట్ల కీర్తి, ప్రధాన ఇంజనీర్ వినయ్ కుమార్, ఓఎస్‌డీ కృష్ణా నాయక్, పర్యవేక్షక ఇంజనీర్లు మధుసూదన రావు, రాంబాబు, ముఖ్య ప్రణాళిక అధికారిణి దివ్యలత, కార్యనిర్వహక ఇంజనీర్లు సుధీర్, దుర్గాప్రసాద్, రామరాజు తదితర అధికారులు పాల్గొన్నారు.

## సిహెచ్ డబ్ల్యూల సమస్యలపై 5న ఛలో పాడేరు ధర్నా కార్యక్రమం

- సిహెచ్ డబ్ల్యూలను ఆశ వర్కర్లుగా మార్చాలి.
- సిహెచ్ డబ్ల్యూల సమస్యల పరిష్కారంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలం.
- ధర్నాను జయప్రదం చేయాలన్న సిఐటియు మండల కార్యదర్శి కె శంకర్ రావు.




**ముంచంగిపుట్టు, పెన్ పవర్, జూన్ 02.**సిహెచ్ డబ్ల్యూ లను ఆశ వర్కర్లుగా మార్చి 10వేల రూపాయలు వేతనాలు చెల్లించాలని, వారి సమస్యలు ప్రభుత్వం పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 5న చలోపాడేరు కార్యక్రమం ద్వారా ఐటీడీఏ వద్ద ధర్నా నిర్వహిస్తున్నట్లు ముంచంగిపుట్టు మండల సిఐటియు కార్యదర్శి కొర్ర శంకర్రావు అన్నారు. ముంచంగిపుట్టు మండలంలోని లబ్బూరు, కిలగాడ ప్రభుత్వ ప్రాదమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో పనిచేస్తున్న ఆశ కార్యకర్తలు, సిహెచ్ డబ్ల్యూలతో మంగళవారం ఆశ డే విరామసమయంలో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా శంకర్ రావు మాట్లాడుతూ.. కమ్యూనిటీ హెల్త్ వర్కర్స్ లను ఆశలుగా మార్చాలని, అన్ని సౌకర్యాలతో పాటు అన్ని విధాలుగా న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సిహెచ్ డబ్ల్యూలను ఆశా వర్కర్లుగా గుర్తించి, ఆశ వర్కర్లతో సమాన వేతనం10 వేల రూపాయలు చెల్లించాలని ఆయన అన్నారు. ఎన్నో ఏళ్ల నుండి సిహెచ్ డబ్ల్యూలు ఆశ కార్యకర్తలతో సమానంగా పని చేస్తూన్న సిహెచ్ డబ్ల్యూలకు మాత్రం తక్కువ వేతనాలు ఇవ్వటం సరి కాదన్నారు. సెల్ ఫోన్లు ఇచ్చి ప్రభుత్వ పథకాలు వర్తించేలా చర్యలు తీసుకోవాలని, రిటర్మెంట్ బెనిఫిట్, బీమా సౌకర్యాలు కల్పించాలని, డ్యూటీలో ఉండి చనిపోయిన వారి కుటుంబాలకు ఒకరికి ఉద్యోగ అవకాశం ఇవ్వాలని, మట్టి ఖర్చు వంటి సౌకర్యాలు అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. సిహెచ్ డబ్ల్యూల సమస్యల పరిష్కారం కోరుతూ ఈనెల 5న సిహెచ్ డబ్ల్యూల చలో పాడేరు మహాధర్న కార్యక్రమం జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ డబ్ల్యూలు జెమ, తులమ్మ, బుల్లమ్మ, తిరుమల, కె సరస్వతి, ఆశ కార్యకర్తలు శాంతమ్మ, జయసుధ, కవిత తదితరులు పాల్గొన్నారు

## "శశీగవరం" లో పిడుగుపాటు...!

**కొయ్యూరు, పెన్ పవర్ జూన్ 2:** మండలంలోని చీడిపాలెం పంచాయితీ శశీగవరం జెడ్పి గెస్ట్ హౌస్ సమీపంలో కోటర్స్ లో పిడుగు పడి రెండు కొబ్బరి చెట్లు ధ్వంసం అయ్యాయి. వివరాల్లోకి వెళితే జంపా సురేష్ రెడ్డి ఉండే నివాసం పక్కన రెండు కొబ్బరి చెట్లపై రెండు పిడుగులు పడి చుట్టుపక్కల జనాలకుభయభ్రాంతులను చేసింది. పిడుగు పడి రెండు చెట్లు తగలబడటంతో చుట్టుపక్కల జనాలు వచ్చి చూసి భయభ్రాంతులకు గురయ్యారు. ఈ దృశ్యం చూసేందుకు చుట్టుపక్కల ప్రజలు వచ్చి ఈ దృశ్యాన్ని చూశారు. వర్షం పడే వేళ మేఘమృతం కొమ్ముకొనిఉరుములు మెరుపులతో పిడుగు పడే అవకాశం ఉన్నందున సెల్ ఫోన్లు, టీవీలు, ఫ్రిజ్లు, వాడేవారు జాగ్రత్తగా ఉండాలని, అలాగే అత్యవసర సమయాల్లో బయట తిరిగేవాళ్లు సెల్ఫోన్లతో జాగ్రత్త పాటించాలని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసింది.



## "మెగా డీఎస్సీ కాదు, దగా డీఎస్సీ" నిరసనలో పాల్గొన్న సిరమ్మ


01

ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో

క్లాసిఫైడ్ యాడ్స్

కేవలం

యాడ్ 100/-కే

' ఐదు రోజులకు '

'4 సెం.మీ 4 సెం.మీ'

'మరిన్ని వివరాలకు సంప్రదించండి '

93948 55244

షరతులు వర్తిస్తాయి


**బిమిలి, పెన్ పవర్, జూన్ 02 :** రాష్ట్రంలోని నిరుద్యోగ యువతకు కూటమి ప్రభుత్వం చేసిన అన్యాయాలకు నిరసనగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం విశాఖపట్నంలో భారీ నిరసన కార్యక్రమం నిర్వ హించారు. పార్టీ అధ్యక్షులు వైఎస్ జగన్మోహన్ రెడ్డి పిలుపు మేరకు, వైఎస్ఆర్‌సీపీ విశాఖ జిల్లా అధ్యక్షుడు కేకే రాజు, యువజన విభాగ రాష్ట్ర అధ్యక్షుడు జక్కంపూడి రాజా నాయకత్వంలో ఈ కార్యక్రమం జరిగింది.ఈ నిరసనలో మాజీ మంత్రి పి. బాలరాజు, మాజీ ఎమ్మెల్యే వాసు పల్లి గణేష్ కుమార్, ఎమ్మెల్సీలు కె. హరిబాబు, వరుదు కళ్యాణి, జిల్లా మహిళా అధ్యక్షురాలు పేడాడ రమణి, విశాఖ జిల్లా సాంస్కృతిక విభా గం అధ్యక్షుడు వంకాయల మారుతి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.మెగా డీఎస్సీ పేరుతో నిరుద్యోగ యువత ఆశలను వమ్ము చేస్తున్నా రని ఆరోపిస్తూ జిల్లా పరిషత్ కార్యాలయం నుంచి జిల్లా కలెక్టరేట్ వరకు భారీ ర్యాలీ నిర్వ హించి, అనంతరం జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు.ఈ కార్యక్రమంలో విజయనగరం జిల్లా జడ్పీ చైర్మన్, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షు డు, భీమిలి నియోజకవర్గ సమన్వయ కర్త మజ్జి శ్రీనివాసరావు చిన్న శ్రీను ఆదేశాల మేరకు ఆయన కుమార్తె మజ్జి సిరి సహస్ర సిరమ్మ పాల్గొన్నారు.

ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, నిరుద్యోగ యువతకు న్యాయం జరిగే వరకు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పోరాటం కొనసాగుతుం దని స్పష్టం చేశారు.



## మంగళగిరి టీడీపీ కేంద్ర కార్యాలయంలో ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ వర్క్‌షాప్.. పాల్గొన్న యువనేత కిమిడి రామ్ మల్లిక్ నాయుడు ..



**చీపురుపల్లి పెన్ పవర్ జూన్ 02:**
మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ (టీడీపి) కేంద్ర కార్యాలయంలో ఈరోజు 'ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ' వర్క్‌షాప్ నిర్వహించారు. ఈ కీలక సమావేశంలో టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి, యువనేత శ్రీ కిమిడి రామ్ మల్లిక్ నాయుడు గారు పాల్గొన్నారు.
ఈ వర్క్‌షాప్‌లో భాగంగా ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియ, పార్టీ శ్రేణులు క్షేత్రస్థాయిలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు మరియు అనుసరించాల్సిన వ్యూహాలపై విస్తృతంగా చర్చించారు. పార్టీ ఆదేశాల మేరకు ఓటర్ల నమోదు, మార్పుల ప్రక్రియను సమర్థవంతంగా ముందుకు తీసుకెళ్లాలని ఈ సందర్భంగా అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో పార్టీ ముఖ్య నాయకులు, ప్రతినిధులు పాల్గొన్నారు.ద

## జనాభా తగ్గుదలపై గ్రామాల్లో తహసీల్దార్ పరిశీలన



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్,జూన్ 2:** కలెక్టర్ ఆదేశాల మేరకు మండలంలోని ఎర్రవరం, సిరిబాల గ్రామాల్లో జనాభా వ్యత్యాసాలపై తహసీల్దార్ హెచ్.అన్నాజీ రావు పరిశీలన నిర్వహించారు. 2011 జనగణనతో పోలిస్తే ఈ గ్రామాల్లో 100 మందికి పైగా జనాభా తగ్గినట్లు గుర్తించడంతో గ్రామాలను సందర్శించి గ్రామ పెద్దలతో మాట్లాడారు.గ్రామ పెద్దలు తెలిపిన వివరాల ప్రకారం, కాఫీ బోర్డు క్వార్టర్స్ మరియు ఎఫ్‌డీసీ క్వార్టర్స్‌లో నివసిస్తూ పని చేసిన తమిళనాడు కార్మిక కుటుంబాలు తిరిగి తమ స్వస్థలాలకు వెళ్లిపోవడం వల్లే జనాభా తగ్గుదల నమోదైందని వెల్లడించారు.అదేవిధంగా గ్రామాల్లో ఎటువంటి కుటుంబం లేదా జనాభా లెక్కల్లో మిగిలిపోలేదని తహసీల్దార్ స్పష్టం చేశారు.

## సిగనాపల్లిలో జనాభా తగ్గుదలపై అధికారుల పరిశీలన



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, జూన్ 2:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్తవీధి మండలం దామనాపల్లి పంచాయతీ పరిధిలోని సిగనాపల్లి గ్రామంలో 2011 జనాభా లెక్కలతో పోలిస్తే ప్రస్తుతం జనాభా పెరుగుదల లేకపోవడం, కొంత మేర తగ్గుదల కనిపించడంతో అధికారులు గ్రామాన్ని సందర్శించి వివరాలు సేకరించారు.దామనాపల్లి పంచాయతీ ప్రత్యేక అధికారి, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈఈ కళ్యాణ్ బాబు పంచాయతీ అభివృద్ధి అధికారి ఆర్.లక్ష్మితో కలిసి గ్రామంలో పర్యటించి స్థానికులను అడిగి జనాభా తగ్గుదలకు గల కారణాలను తెలుసుకున్నారు. ముఖ్యంగా ఉపాధి కోసం ఇతర ప్రాంతాలకు వలసలు, కుటుంబాల స్థిర నివాస మార్పులు వంటి అంశాలపై గ్రామస్తులతో చర్చించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ సాగిన బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

## జేఈఈ అడ్వాన్స్ లో సత్తా చాటిన చంద్రిక



**టెక్కలి, పెన్ పవర్ జూన్ 2 :** సంతబొమ్మాళి మండలం దండుగోపాలపురం కి చెందిన తంగుడు చంద్రిక జె ఈ ఈ అడ్వాన్స్ లొ తన సత్తాచాటింది. జేఈఈ అడ్వాన్స్ లో 7608 ర్యాంక్ రాగా, జేఈఈ అడ్వాన్స్ ఈ డబ్ల్యూ ఎస్ లో 926 ర్యాంక్ ను సాధించింది. ఈమె తండ్రి తిరుమల రావు నౌపడ ప్రభుత్వ జూనియర్ కాలేజీ లో ఫిజిక్స్ కాంట్రాక్ట్ లెక్చరర్ గా పనిచేస్తున్నారు. తాతయ్య అందవరపు నాగేశ్వరావు ప్రోత్సహం తో చదివి చంద్రిక తన సత్తా చాటింది. అక్క నిహారిక ఇప్పటికే అలహాబాద్ ఐఐఐటీ లో మూడో సంవత్సరం చదువుతోంది

# వెన్నుపోటుకు రెండేళ్లు అబద్ధపు వాగ్దానాలు వెన్నుపోటు
# అరాచక,రాజకీయపాలన చంద్రబాబుకే సొంతం






- కూటమి పాలనపై వైఎస్సార్సీపీ నిరసన కార్యక్రమాలు..
- వైయస్సార్సీపి జిల్లా అధ్యక్షులు కే కే రాజు

**విశాఖ తూర్పు,పెన్ పవర్, జూన్ 2:**రెండేళ్లుగా దుర్మార్గ, రాక్షస, అరాచక చంద్రబాబు పాలన పై "వెన్నుపోటుకు రెండేళ్ళు" పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం విశాఖ జిల్లా, మద్దిలపాలెం కృష్ణ కాలేజ్ రోడ్డు లో గల పార్టీ కార్యాలయంలో జిల్లా పార్టీ అధ్యక్షులు కె.కె రాజు ఆధ్వర్యంలో జరిగింది.
ఈ సందర్భంగా రెండేళ్లుగా రాష్ట్రంలో దుర్మార్గ,రాక్షస, అరాచక,వెన్నుపోటు మాఫియా,పాలన కొనసాగుతోందని,ప్రజలను మోసగిస్తూ అబద్ధాలతో డైవర్షన్ రాజకీయాలు చేస్తున్న ప్రభుత్వం తన వైఫల్యాలను కప్పిపుచ్చుకునే ప్రయత్నం చేస్తోందని ఆయన ఆరోపించారు. జిల్లా వైఎస్సార్సీపీ కేంద్ర కార్యాలయంలో "వెన్నుపోటుకు రెండేళ్లు" పోస్టర్ మరియు బుక్‌లెట్‌ను ఆయన ఆవిష్కరించారు. చంద్రబాబు పాలనలో జరిగిన మోసాలు, ప్రజావ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించేందుకు రాష్ట్రవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపడుతున్నట్లు ఆయన ప్రకటించారు.కార్యక్రమాలు జిల్లా,నియోజకవర్గ,మండల స్థాయిల్లో నిర్వహించబడతాయని ప్రజలు,మేధావులు, ఆలోచనాపరులు పెద్ద ఎత్తున పాల్గొని ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. "వెన్నుపోటుకు రెండేళ్లు" బుక్‌లెట్ మరియు పోస్టర్లను క్యూఆర్ కోడ్ ద్వారా డౌన్‌లోడ్ చేసుకునే సౌకర్యం కల్పించినట్లు తెలిపారు. ప్రజలు వాస్తవాలను తెలుసుకోవాలని,ప్రజలు తమ సూచనలు,సలహాలను కూడా అందించాలని కోరారు.
నిరసన కార్యక్రమాల షెడ్యూల్:
**జూన్ 4: మండల కేంద్రాల్లో నిరసనలు**
జూన్ 8, 9: టౌన్ హాల్ సమావేశాలు
జూన్ 12: నియోజకవర్గ కేంద్రాల్లో భారీ ర్యాలీలు
పవన్ కళ్యాణ్ ఇచ్చిన బాండ్ పేపర్ల దహనం కార్యక్రమం,ప్రస్తుతం సంక్షేమ పథకాలు నిలిచిపోయి డ్వాక్రా మహిళలు, విద్యార్థులు, పేద కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు.ఆరోగ్యం,విద్య రంగాల్లో ప్రభుత్వ సహాయం గణనీయంగా తగ్గిపోయిందని విమర్శించారు.మెగా డీఎస్సీ నియామకాలలో అక్రమాలు జరిగాయని, ఎంపికల తర్వాత నిబంధనలు మార్చడం ద్వారా అభ్యర్థులకు అన్యాయం చేశారని ఆరోపించారు. మెగా డీఎస్సీ అంశంపై ప్రశ్నలు వస్తే ఇసుక,బైజూస్ వంటి అంశాలను తెరపైకి తెచ్చి ప్రజల దృష్టిని మళ్లిస్తున్నారని, వైఎస్సార్సీపీ నాయకులపై కేసులు పెట్టి రాజకీయ వేధింపులకు పాల్పడుతున్నారని విమర్శించారు.వైఎస్ జగన్ మోహన్ రెడ్డి,లక్ష్యం సంక్షేమ పాలనను నిరంతరం కొనసాగించడమేనని, కో ఇల్లు ఆరోగ్యశ్రీ వంటి పథకాలు ద్వారా ప్రజలకు విశేష ప్రయోజనం చేకూరిందన్నారు. ఈ కార్యక్రమంలో సమన్వయకర్తలు తిప్పల శ్రీనివాస్ దేవన్ రెడ్డి, మొల్లి అప్పరావు,పి.ఎసి సభ్యులు తిప్పల నాగి రెడ్డి ,మాజీ మంత్రి పసుపులేటి బాలరాజు,మాజీ శాసన సభ్యులు తైనాల విజయ కుమార్,నియోజకవర్గం పరిశీలకు డాక్టర్ సిఎంఎ జహీర్ అహ్మద్, పెడాడ రమణి కుమారి, జిల్లా పార్టీ పర్యవేక్షకులు గుడిమెట్ల రవి రెడ్డి , మాజీ కార్పొరేటర్లు, పార్టీ నాయుకులు కట్టుమురి సతీష్ ,రొంగలి జగన్నాధం మంచ నాగ మల్లేశ్వరి, తాడి జగ్గన్నాద్ రెడ్డి,కిరణ్ రాజు,పల్లా దుర్గారావు.వివిధ సామాజిక వర్గాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మరువాడ తీరంలో సోలార్ విద్యుత్ దీపాల వెలుగులు



**టెక్కలి, పెన్ పవర్ జూన్ 2 :** సంతబొమ్మాళి మండలం మరువాడ పంచాయతీ తీర ప్రాంతంలో మత్స్య సాగరమాల పథకం కింద తొలి విడతగా మంజూరైన 25 సోలార్ విద్యుత్ దీపాలను మంగళవారం ఏర్పాటు చేశారు. కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు , రాష్ట్ర మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ల సహకారంతో ఈ పనులు చేపట్టినట్లు జిల్లా తెలుగు యువత కార్యదర్శి సూరాడ దాసురాజు తెలిపారు. సముద్ర తీరంలో ఏర్పాటు చేసిన సోలార్ దీపాల వెలుగులు మత్స్యకారులకు రాత్రి వేళల్లో ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని మత్స్యకారులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా మత్స్య శాఖ సహకార సంఘం డైరెక్టర్ గంట లోకేష్, గ్రామ పిళ్లై సూరాడ నిరాకరి, మాజీ సర్పంచ్ మెరుగు.నూకయ్య గ్రామ పెద్దలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పశువైద్య సిబ్బంది వితరణ




**టెక్కలి, పెన్ పవర్ జూన్ 2 :** నందిగాం ప్రాంతీయ వైద్య శాఖలో విధులు నిర్వహిస్తూ ఇటీవల దట్టి నారాయణరావు మృతి చెందారు. ఈ మేరకు కుటుంబసభ్యులకు పశువైద్య శాఖ ఏడీ చంద్రశేఖరరావు అధ్వర్యంలో మంగళవారం వైద్య సిబ్బంది రూ. 30,600 నగదును మంగళవారం నందిగాంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో మధుబాబు తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ కార్యకర్త కుటుంబానికి తిలక్ ఆర్థిక సాయం



**టెక్కలి, పెన్ పవర్ జూన్ 2 :** టెక్కలి నియోజకవర్గం కోటబొమ్మాళి మండలం చిన్నసాన గ్రామంలో సర్పంచ్ బోనెల ఎల్లయ్య సోదరుడు వైసీపీ కార్యకర్త బోనేల శ్రీను కుమారుడు కుర్మారావు ఇటీవల క్యాన్సర్ తో మృతి చెందాడు. దీంతో వైసీపీ టెక్కలి నియోజకవర్గ ఇంచార్జ్ పేరాడ తిలక్ ఆ కుటుంబానికి భరోసా కల్పిస్తూ మంగళవారం 10,000 రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బోనెల ఎల్లయ్య, రొక్కం శ్రీధర్, పినకాన వైకుంఠరావు తదితరులు పాల్గొన్నారు.

## పెదవలసలో సెన్సస్--2026 క్షేత్రస్థాయి పరిశీలన



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్,జూన్ 2:** సెన్సస్--2026 కార్యక్రమంలో భాగంగా గూడెం కొత్తవీధి మండలం పెదవలస గ్రామంలో అసిస్టెంట్ ఛార్జ్ ఆఫీసర్, ఎంపీడీవో బిహెచ్‌వీ రమణబాబు క్షేత్రస్థాయిలో పరిశీలనలు నిర్వహించారు. గ్రామంలో జనాభా నమోదు, గృహ వివరాల సేకరణ తదితర అంశాలపై అధికారులతో సమీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా సిబ్బందికి అవసరమైన సూచనలు అందజేసి, సమాచార సేకరణను కచ్చితత్వంతో నిర్వహించాలని సూచించారు. కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో జగదీష్, పెదవలస పంచాయతీ డెవలప్‌మెంట్ ఆఫీసర్ కిట్లంగి బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## జాతి వైరాన్ని మరిచిన మూగజీవాలు..!



స్నేహానికి లేదోయ్ జాతి వైరం..!

**గూడెం కొత్తవీధి,పెన్ పవర్,జూన్ 02 :** స్నేహానికి జాతి, భాష, రూపం అనే తేడాలు ఉండవని మరోసారి మూగజీవాలు నిరూపించాయి. అల్లూరి సీతారామరాజు జిల్లా జీకేవీధి మండలం జర్రెల గ్రామ పరిసరాల్లో కనిపించిన ఓ అరుదైన దృశ్యం స్థానికులను ఆకట్టుకుంది.మేత మేస్తూ వెళ్తున్న గేదెపై ఓ కుక్క హాయిగా కూర్చుని ప్రయాణం చేస్తుండగా పలువురు ఆసక్తిగా వీక్షించారు. సాధారణంగా పరస్పరం దూరంగా ఉండే జంతువులు ఇలా ఆప్యాయంగా కనిపించడం అందరినీ ఆశ్చర్యానికి గురిచేసింది."స్నేహం అంటే ఎమోషన్.. కష్టసుఖాల్లో తోడుండే అనుబంధం" అనే మాటలను ఈ మూగజీవాలు నిజం చేశాయని గ్రామస్తులు అభిప్రాయపడ్డారు.జాతి వైరం మరచి జీవాలు సైతం స్నేహాన్ని పంచుకుంటాయనే విషయానికి ఈ దృశ్యం నిదర్శనంగా నిలిచింది.

## స్పెషల్ డ్రైవ్ పరీక్షలకు మరో అవకాశం కల్పించిన ఆంధ్ర యూనివర్సిటీ.

**చింతపల్లి డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎం. విజయభారతి.**




**చింతపల్లి పెన్ పవర్ జూన్ 2.** ఆంధ్ర యూనివర్సిటీ స్పెషల్ డ్రైవ్ లో భాగంగా పరీక్షలకు మరో అవకాశం కల్పించిందని చింతపల్లి డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎం విజయ భారతి తెలిపారు. మంగళవారం ఆమె స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ఆంధ్ర యూనివర్సిటీ పరిధిలోని 2010 -11వ సంవత్సరము నుండి 2018-19 మధ్యకాలంలో పరీక్షలు తప్పిన( బ్యాక్లాగ్ ) సెమిస్టర్ మరియు నాన్ సెమిస్టర్ విద్యార్థినీ విద్యార్థులు పరీక్షలు రాయవచ్చు అని తెలిపారు. ఈనెల 4వ తేదీ నుండి జూలై 4వ తేదీ వరకు పరీక్ష ఫీజులు చెల్లించుటకు ఆంధ్ర యూనివర్సిటీ ఒక ప్రకటన విడుదల చేసిందని ఆమె తెలిపారు. చక్కని అవకాశాన్ని అభ్యర్థులు సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. థియరీ పేపర్ కు 1500, ప్రాక్టికల్స్ కు మూడు వేల రూపాయలు ఫీజు చెల్లించాలన్నారు. అలాగే గతంలో ఇంతకు ముందు పరీక్ష ఫీజు డిసెంబర్లో చెల్లించిన వారు ఈనెల 1వ తేదీ నుండి జూలై 3 వరకు విశాఖపట్నంలోని పైడా కాలేజీలో పరీక్షలు జరగనున్న నేపథ్యంలో స్పెషల్ డ్రైవ్ పరీక్షలకు సంబంధించి హాల్ టికెట్లను ప్రింట్ తీసుకొని పరీక్షలకు హాజరు కావాలని ఆమె తెలియజేశారు. అభ్యర్థుల్లో ఏమైనా సందేహాలు ఉంటే 9493 80 1827 నంబర్ కు సంప్రదించాలని ఆమె తెలిపారు.

# హలో సిహెచ్ డబ్ల్యు... చలో పాడేరు.

**ఈనెల ఐదున జరిగే ఐటిడిఏ మహాధర్నాను జయప్రదం చేయండి.**

**సిఐటియు అల్లూరి జిల్లా నాయకులు పాంగి ధనుంజయ్.**

**చింతపల్లి పెన్ పవర్ జూన్ 2.** ఈనెల 5వ తేదీన సిహెచ్ డబ్ల్యు ల సమస్యలపై సిఐటియు ఆధ్వర్యంలో పాడేరు ఐటిడిఏ ముందు జరిగే మహా ధర్నా కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా నాయకులు పాంగి ధనుంజయ్ పిలుపునిచ్చారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ హలో సిహెచ్ డబ్ల్యు చలో పాడేరు కార్యక్రమంలో భాగంగా తాజా పీహెచ్సీ పరిధిలోని ఆశ డే కి వచ్చిన కమ్యూనిటీ హెల్త్ వర్కర్లు మరియు ఆశా కార్యకర్తలతో సిఐటియు ఆధ్వర్యంలో పీహెచ్సీ ఎదురుగా నిరసన కార్యక్రమాన్ని తెలియజేయడం జరిగిందన్నారు. ఆశా వర్కర్లతో సమానంగా పనిచేస్తున్న సిహెచ్ డబ్ల్యు ( కమ్యూనిటీ హెల్త్ వర్కర్లను) రాష్ట్ర ప్రభుత్వం తీవ్రమైన అన్యాయం చేస్తుందని ఆయన మండిపడ్డారు. ఆశా వర్కర్లతో సమానంగా పనిచేస్తున్నప్పుడు, ప్రజలకు అనారోగ్యం చేసినప్పుడు సేవ చేసే తత్వం ఒకటే అయినప్పుడు వేతనాల్లో వ్యత్యాసం ఎందుకు ప్రభుత్వం చూపిస్తుందని ఆయన ప్రశ్నించారు. తమ ఆరోగ్యాలను సైతం లెక్కచేయకుండా ప్రతిక్షణం రాత్రింబవళ్లు తేడా లేకుండా కుటుంబాలను త్యాగం చేసి ప్రజల ఆరోగ్య పరిస్థితులు చూసుకుంటున్న కమ్యూనిటీ హెల్త్ వర్కర్లపై ప్రభుత్వం చూపే తీరు ఇదేనా అని ఆయన ప్రశ్నించారు. ఆశాలు సిహెచ్ డబ్ల్యు లు సమానంగా పనిచేస్తున్నప్పుడు వేతనాలు చెల్లించడంలో ప్రభుత్వం ఎందుకు మొండికేస్తుందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆశా కార్యకర్తలకు పదివేల రూపాయల వేతనం ఇస్తున్నామని చెబుతూ 7వేల రూపాయలు మాత్రమే వారి అకౌంట్లో జమ చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజా ఆరోగ్యాలపై దృష్టి పెట్టి పనిచేస్తున్న ఆరోగ్య కార్యకర్తల సమస్యలు తక్షణమే ప్రభుత్వం పరిష్కారం చేయాలని ఎన్నికలకు ముందు కూటమి నాయకులు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని ఆయన డిమాండ్ చేశారు. కమ్యూనిటీ హెల్త్ వర్కర్లను ఆశాలుగా మార్చాలని 10,000 నేరుగా వారి అకౌంట్లో ప్రతినెల జమ చేయాలని ఆయన కోరారు. కమ్యూనిటీ హెల్త్ వర్కర్లకు మొబైల్స్ యూనిఫామ్ ఇవ్వాలని ఆశా కార్యకర్తలకు వర్తించే అన్ని సౌకర్యాలు కల్పించాలని వారి కుటుంబాలకు ప్రభుత్వ స్కీములను వర్తింప చేయాలనే తదితర డిమాండ్లతో ఈనెల 5న పాడేరు ఐటిడిఏ ఎదురుగా మహాధర్నా కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఆయన తెలిపారు. ఈ మహా ధర్నా కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ జయప్రదం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సిహెచ్డబ్ల్యూ యూనియన్ నాయకులు సూర్యకుమారి, ఆశా కార్యకర్తల నాయకులు బోనంగి చెల్లెమ్మ, బాలమ్మ, హైమావతి, పార్వతమ్మ తదితర సిహెచ్డబ్ల్యూలు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు




02
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
శుభాకాంక్షలు యాడ్స్
కేవలం
యాడ్ 300/-
'పోస్టుకార్డు సైజు '
'పో. 12 సెం.మీ, వె.16 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి '
93948 55244
షరతులు వర్తిస్తాయి

## నేడు మండల పరిషత్ సర్వసభ్య సమావేశం.

- అన్ని శాఖల అధికారులు విధిగా హాజరు కావాలి.
- ఎంపీపీ కోరాబు అనూష దేవి.




**చింతపల్లి పెన్ పవర్ జూన్ 2.** నేడు చింతపల్లి మండలంలో జరగనున్న సర్వసభ్య సమావేశానికి మండలంలోని అన్ని శాఖలకు చెందిన అధికారులు విధిగా హాజరు కావాలని మండల పరిషత్ అధ్యక్షురాలు కోరాబు అనూష దేవి అన్నారు. మంగళవారం ఆమె మాట్లాడుతూ మండల సర్వసభ్య సమావేశానికి మండలంలోని అన్ని శాఖలకు చెందిన అధికారులు తప్పనిసరిగా హాజరుకావాలని కోరారు. హాజరుకాని పక్షంలో ఆ శాఖ ఉన్నతాధికారులకు మరియు జిల్లా కలెక్టర్కు ఫిర్యాదు చేసి అధికారులపై శాఖాపరమైన చర్యలు చేపట్టే విధంగా డిమాండ్ చేయడం జరుగుతుందన్నారు. దీన్ని దృష్టిలో పెట్టుకొని సంబంధిత మండల అధికారులు సర్వసభ్య సమావేశానికి హాజరుకావాలని ఆమె పిలుపునిచ్చారు. అలాగే మండలంలోని ప్రజా ప్రతినిధులు అందరు కూడా హాజరు కావాలని ఆమె కోరారు.

## చంద్రబాబు పాలనపై వైఎస్సార్‌సీపీ నిరసన స్వరం.

'వెన్నుపోటుకు రెండేళ్లు' పోస్టర్ ఆవిష్కరణ



**విశాఖ దక్షిణం, పెన్ పవర్, జూన్ 02 :** విశాఖపట్నం జిల్లా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో "వెన్నుపోటుకు రెండేళ్లు" పేరుతో పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం మంగ ళవారం నిర్వహించారు. రాష్ట్రంలో గత రెండే ళ్లుగా కొనసాగుతున్న ప్రభుత్వ పాలనపై ప్రజల కు అవగాహన కల్పించే ఉద్దేశంతో ఈ కార్యక్ర మాన్ని చేపట్టినట్లు పార్టీ నాయకులు తెలిపారు.
జిల్లా పార్టీ అధ్యక్షుడు కె.కె. రాజు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ విశా ఖపట్నం మహిళా విభాగం అధ్యక్షురాలు, విశా ఖపట్నం తూర్పు నియోజకవర్గ పరిశీలకురాలు పేడాడ రమణికుమారి పాల్గొన్నారు. ఈ సంద ర్భంగా పార్టీ సమన్వయకర్తలు తిప్పల దేవన్ రెడ్డి, మొల్లి అప్పారావు, పీఏసీ సభ్యుడు తిప్ప ల నాగిరెడ్డి, నియోజకవర్గ పరిశీలకులు పసుపు లేటి బాలరాజు, తైనాల విజయ్ కుమార్, రొంగ లి జగన్నాథం, జహీర్ అహ్మద్ తదితరులు హాజరయ్యారు. అలాగే రాష్ట్ర, జిల్లా స్థాయి నాయకులు, మాజీ కార్పొరేషన్ చైర్మన్లు, మాజీ జీవీఎంసీ కార్పొరేటర్లు, పార్టీ కార్యవర్గ సభ్యు లు, అనుబంధ విభాగాల అధ్యక్షులు, వార్డు అధ్యక్షులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# యంగ్ ప్రొఫెషనల్స్ కృషితోనే



ప్రభుత్వ సేవల్లో నాణ్యతా ప్రమాణాలు పెరగాలి కలెక్టర్ అభిషిక్త్ కిశోర్

**విశాఖ దక్షిణం, పెన్ పవర్, జూన్ 02 :** జిల్లాలో ప్రభుత్వ సేవల నాణ్యతను మరింత మెరుగుపరచడం, ప్రజల సంతృప్తి స్థాయిని పెం చడం, 2026-27 వార్షిక లక్ష్యాలను సమర్థవం తంగా సాధించడంలో యంగ్ ప్రొఫెషనల్స్ కీలక పాత్ర పోషించాలని జిల్లా కలెక్టర్ ఎం. అభిషిక్త్ కిశోర్ సూచించారు. మంగళవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన నియోజకవర్గాల విజన్ యాక్షన్ ప్లాన్ యూనిట్ యంగ్ ప్రొఫెషనల్స్, సంబంధిత అధికారుల సమీక్ష సమావేశంలో ఆయన మా ట్లాడారు. జిల్లాలో వివిధ శాఖల పనితీరును కీలక పనితీరు సూచికలు ప్రజాభిప్రాయ సర్వే లు, సేవల అందజేత ప్రమాణాల ఆధారంగా సమీక్షించారు. ప్రజలకు అందుతున్న సేవలపై నిరంతరం అభిప్రాయాలు సేకరించి, వాటి ఆధా రంగా సేవల నాణ్యతను మరింత మెరుగుపరిచే చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించా రు. ఉపాధి కల్పన, ప్రజా సేవల విస్తరణ, అభి వృద్ధి కార్యక్రమాల ఫలితాలను ప్రజలకు సమ ర్థవంతంగా చేరవేయడం, ప్రత్యేక అధికారులతో సమన్వయం పెంపొందించడం వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.
ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ ను మరింత సమర్థవంతంగా నిర్వహించి, ఫిర్యాదుల పరి ష్కారంలో జాప్యాలకు తావులేకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రతి ఫిర్యా దును బాధ్యతాయుతంగా పరిష్కరించడం ద్వారా ప్రభుత్వంపై ప్రజల విశ్వాసాన్ని మరింత బలోపేతం చేయవచ్చని అన్నారు. పీ-4 కార్యక్ర మంలో భాగంగా సామాజిక బాధ్యత కార్యక్ర మాలను వేగవంతం చేయడంతో పాటు బాధి తులకు సహాయ సహకారాలు అందించడం, గ్రామీణ ప్రాంతాల్లో కమ్యూనిటీ అభివృద్ధి కార్య క్రమాల అమలుపై దృష్టి పెట్టాలని సూచించారు. విజన్ యాక్షన్ ప్లాన్ యూనిట్లు గ్రామ, వార్డు సచివాలయ వ్యవస్థతో సమన్వయంగా పని చేసి ప్రజల అవసరాలను కేంద్రబిందువుగా చేసుకుని పారదర్శకత, జవాబుదారీతనంతో కూడిన పరిపాలన అందించేందుకు కృషి చేయాలని స్పష్టం చేశారు.
ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ గొబ్బిళ్ల విద్యాధరి, సీపీవో శ్రీనివాసరావు, పీజీఆర్ఎస్ నోడల్ అధికారి టి. గోవిందు, జిల్లాలోని ఏడు నియోజకవర్గాల విజన్ యాక్షన్ ప్లాన్ యూనిట్ సభ్యులు, అధికారులు పాల్గొన్నారు.

## తిలారు హ్యాండ్లూమ్ పరిశ్రమపై హైదరాబాద్ " నిఫ్ట్" విద్యార్థుల అధ్యయనం.



**టెక్కలి, పెన్ పవర్ జూన్ 2 :** కోటబొమ్మాళి మండలం తిలారు గ్రామంలోని ప్రసిద్ధ హ్యాండ్లూమ్ పరిశ్రమను అధ్యయనం చేయడానికి హైదరాబాద్‌లోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫ్యాషన్ టెక్నాలజీ (నిఫ్ట్)కు చెందిన ఏడుగురు విద్యార్థులు, అధ్యాపకుడు డా. కె.కె. బాబు ఆధ్వర్యంలో మంగళవారం గ్రామాన్ని సందర్శించారు.
ఈ సందర్భంగా విద్యార్థులు చేనేత వస్త్రాల తయారీ విధానం, సంప్రదాయ చేతి కళ, రంగుల వినియోగం, డిజైన్ విధానాలు, మార్కెటింగ్ అవకాశాలు వంటి అంశాలను క్షుణ్ణంగా పరిశీలించి నమోదు చేసుకున్నారు. చేనేత కార్మికులతో ప్రత్యక్షంగా మాట్లాడి వారి అనుభవాలు, ఎదుర్కొంటున్న సవాళ్లు, వృత్తి పరిస్థితులను తెలుసుకున్నారు. విద్యార్థుల బృందానికి మాజీ ఎం.పీ.పీ తర్ర రామకృష్ణ సహకారం అందించగా, స్థానిక చేనేత సహకార సంఘం మాజీ అధ్యక్షుడు ఉట్ల త్రినాథ స్వామి రాజు పూర్తి స్థాయిలో సహకరించారు. తిలారు చేనేత పరిశ్రమకు జాతీయ స్థాయిలో గుర్తింపు తీసుకురావడానికి ఇలాంటి అధ్యయన పర్యటనలు ఉపయోగపడతాయని వారు అభిప్రాయపడ్డారు.
ఈ కార్యక్రమానికి రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు, కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు ప్రోత్సాహం అందిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. చేనేత రంగ అభివృద్ధి, కళాకారుల సంక్షేమం, సంప్రదాయ చేనేత కార్మికులు కళ పరిరక్షణకు ప్రభుత్వం కట్టుబడి ఉందని పేర్కొన్నారు. ఈ అధ్యయనం ద్వారా తిలారు చేనేత ప్రత్యేకతలు దేశవ్యాప్తంగా ప్రచారం పొందడంతో పాటు, చేనేత ఉత్పత్తులకు కొత్త మార్కెట్ అవకాశాలు ఏర్పడతాయని ఆశాభావం వ్యక్తం చేశారు.
ఈ క్లస్టర్ 2016 /2017 సంవత్సరంలో ఆనాటి రాష్ట్ర చేనేత శాఖ మంత్రి గా పనిచేసిన కింజరాపు అచ్చెన్నాయుడు కృషి తో ట్రైనింగ్ సెంటర్ తీసుకుని రావడం జరిగింది, ఈ రోజు తిలారు గ్రామంలో ఉన్న క్లస్టర్ ను నీఫ్ట్ (నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫ్యాషన్ టెక్నాలజీ) వారు వచ్చి పరిశీలించి వారి నైపుణ్యము కోసం కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకొని వెళ్లడం జరుగుతుండడంతో మాజీ ఎంపీపీ రామకృష్ణ పలువురు గ్రామ పెద్దలు హర్షం వ్యక్తం చేశారు.

## ఆర్వి నగర్ సచివాలయానికి నెట్ కష్టాలు.. ప్రజలకు తీవ్ర ఇబ్బందులు




**గూడెం కొత్తవీధి, పెన్ పవర్, జూన్ 02:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్తవీధి మండలం జీకేవీధి పంచాయతీ పరిధిలోని ఆర్‌వీ నగర్ గ్రామంలో ఉన్న సచివాలయం-2 కార్యాలయంలో నెట్ సమస్య తీవ్రంగా వేధిస్తోంది. ప్రభుత్వ సేవల కోసం ప్రతిరోజూ ప్రజలు కార్యాలయానికి వస్తుండగా, ఇంటర్నెట్ సౌకర్యం లేకపోవడంతో పనులు నిలిచిపోతున్నాయని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం విద్యాసంస్థలు ప్రారంభం కానున్న నేపథ్యంలో విద్యార్థులు వివిధ రకాల ధృవపత్రాల కోసం సచివాలయాన్ని ఆశ్రయిస్తున్నారు. అయితే నెట్ పనిచేయకపోవడంతో ప్రజలు వేచి చూడాల్సిన పరిస్థితి ఏర్పడిందని తెలిపారు. ఇదే సమస్యతో సచివాలయ ఉద్యోగులు సైతం విధులు నిర్వహించడంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. ఆర్‌వీ నగర్‌లోని స్వర్ణ గ్రామ సచివాలయ కేంద్రానికి నెట్ సౌకర్యం కల్పించాలని గతంలో పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఇప్పటివరకు చర్యలు తీసుకోలేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. ప్రజల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని అధికారులు తక్షణమే స్పందించి సచివాలయానికి శాశ్వత ఇంటర్నెట్ సౌకర్యం కల్పించాలని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు అరికట్ల ఆంజనేయులు (అంజి) డిమాండ్ చేశారు.

## నేడు టెక్కలిలో వైసిపి సోషల్ మీడియా సమావేశం

**టెక్కలి, పెన్ పవర్ జూన్ 2 :** టెక్కలి లోని వైయస్సార్సీపి కార్యాలయంలో బుధవారం ఉదయం తొమ్మిది గంటలకు వైసిపి సోషల్ మీడియా సమావేశం టెక్కలి నియోజకవర్గం ఇంచార్జ్ పేరాడ తిలక్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు వైఎస్ఆర్ సీపీ జిల్లా సోషల్ మీడియా అధ్యక్షులు బలివాడ సతీష్ కుమార్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. టెక్కలి నియోజకవర్గానికి సంబంధించి వైసిపి సోషల్ మీడియా అధ్యక్షులు, మండలాల సోషల్ మీడియా అధ్యక్షులు ,పంచాయితీ సోషల్ మీడియా అధ్యక్షులు, సోషల్ మీడియా ప్రతినిధులు ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా హాజరుకావాలని ఆయన కోరారు.

## బయోగ్యాస్ ప్లాంట్ ఏర్పాటుపై బృంద పరిశీలన..



**చీపురుపల్లి పెన్ పవర్ జూన్ 2 :** చీపురుపల్లి పట్టణ పరిధిలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలో ఏర్పాటు చేయనున్న బయోగ్యాస్ ప్లాంట్ ఏర్పాటు సిఎస్ఐఆర్ బృందం మంగళవారం నుండి పరిశీలన జరిపారు. ప్రత్యేకించి బయోగ్యాస్ ప్లాంట్ ఏర్పాటు చేయడానికి హైదరాబాదుకు చెందిన కౌన్సిల్ ఆఫ్ సైంటిఫిక్ అండ్ ఇండస్ట్రియల్ రీఛార్జ్ చీఫ్ సైంటిస్ట్ డాక్టర్ అనుపోజు గంగాగ్ని రావు ఆధ్వర్యంలో ప్రాజెక్టు ప్రతినిధులు డాక్టర్ సూర్యతేజ టెక్నీషియన్ బి రాజులు సోమవారం నాడు పరిశీలనకు వచ్చారు. ఈ సందర్భంగా స్వచ్ఛందర కార్పొరేషన్ విజయవాడ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు కానుమా ఈ ప్లాంట్ల ఏర్పాటుకు సంబంధించి సాధ్యాసాధ్యాలను పరిశీలించి ప్రభుత్వానికి సమగ్ర నివేదిక అందజేయనున్నట్లు ప్రతినిధులు తెలిపారు. ప్రధానంగా వంటశాల నుండి వచ్చే వ్యర్థాలు, వ్యవసాయ వ్యర్థాలు మున్సిపాలిటీ ఆధారంగా వచ్చే వ్యర్థాలు నుండి ప్లాంటు సాధ్యసాధ్యం నిర్ణయిస్తూ నివేదన తయారు చేయనున్నట్లు బృంద సభ్యులు వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ ఏ రాణి శ్రీ, పంచాయతీ ఈవో ఝాన్సీ రాణి ఆర్డబ్ల్యూఎస్ ఏఈ ఇప్పిలి రామకృష్ణ డిప్యూటీ ఎంపీడీవో అప్పలనాయుడు, స్వచ్ఛభారత్ మిషన్ ఎల్డబ్ల్యూఎం కన్సల్టెంట్ టి సుధాకర్ ఎంఆర్సి లక్ష్మణరావు పంచాయతీ సిబ్బంది ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## మజ్జిగ.. ఓఆర్ఎస్.. ప్యాకెట్ల పంపిణీ..



**చీపురుపల్లిపెన్ పవర్ జూన్ 2 :** మంగళవారం నాడు చీపురుపల్లిలో విపరీతమైన ఎండ లు కారణంగా బస్టాండ్ లో, టెంపుల్ లో, రిక్షా కార్మికులకు, చిరు వ్యాపారులకు, ప్రయాణికులకు దేవాలయాల దగ్గర ఉన్న బిచ్చగాళ్లకు, ప్రభుత్వ ఆసుపత్రికు వచ్చు రోగులకు ఓఆర్ఎస్ మరియు మజ్జిగ బాటిల్స్ తో పంపిణీ కార్యక్రమం మానవీయత స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు బి వి గోవిందరాజులు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ పల్లా వెంకయ్య ఎం కృష్ణమూర్తి పనస రివి, వైకుంఠరావు బివి గోవిందరాజులు తదితరులు పాల్గొన్నారు.

# కూటమి హామీలపై వైఎస్సార్సీపీ నిరసనలకు శ్రీకారం

**స్టాఫ్ రిపోర్టర్,పాడేరు,పెన్ పవర్,జూన్ 02:**కూటమి ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజలకు వెన్నుపోటు పొడిచిందని ఆరోపిస్తూ వైఎస్సార్సీపీ ఆధ్వర్యంలో జూన్ 4 నుంచి 12 వరకు నిరసన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు పాడేరు ఎమ్మెల్యే, అల్లూరి జిల్లా వైఎస్సార్సీపీ అధ్యక్షుడు మత్స్యరాస విశ్వేశ్వర రాజు తెలిపారు.మంగళవారం పాడేరు జిల్లా కేంద్రంలో పార్టీ ముఖ్య నాయకులతో కలిసి "వెన్నుపోటు" కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్, బుక్‌లెట్‌ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైఎస్సార్సీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ నెల 3న నియోజకవర్గ కేంద్రంలో పోస్టర్ ఆవిష్కరణ, 4న మండల కేంద్రాల్లో టీడీపీ మేనిఫెస్టో, సూపర్ సిక్స్, బాండ్‌ల దహనం కార్యక్రమాలు నిర్వహిస్తామని చెప్పారు. అలాగే 9న యువత, మహిళలు, రైతులకు జరిగిన మోసాలపై నల్ల బెలూన్లు ఎగరవేసే కార్యక్రమం, 12న నియోజకవర్గ కేంద్రంలో భారీ ర్యాలీ నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమాలను పార్టీ శ్రేణులు సమన్వయంతో విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో అరకు పార్లమెంట్ పరిశీలకులు చింతలపూడి వెంకటరామయ్య, జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ జల్లిపల్లి సుభద్ర, పాడేరు నియోజకవర్గ పరిశీలకులు ఏడువాక సత్యారావు, మాజీ ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి, మాజీ ఎమ్మెల్యే చెట్టి పాల్గుణతో పాటు రాష్ట్ర, జిల్లా నాయకులు, మండల పార్టీ అధ్యక్షులు, ఎంపీపీలు, జడ్పీటీసీలు, ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.



## వడదెబ్బతో టిడిపి కార్యకర్త మృతి...!



**కొయ్యూరు, పెన్ పవర్ జూన్ 2:** వడదెబ్బతో యువకుడు మృతి చెందిన సంఘటన గ్రామస్తులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. కొయ్యూరు మండలం యు. చీడిపాలెం,పంచాయితీ చీడి పాలెం గ్రామవాసి పల్లాల వెంకటేశ్వర్లు 32 సం"మంగళవారం ఉల్లిగుంట లొద్దిమీది చుట్టాల ఇంటికి ఈ రోజు సుమారు మధ్యాహ్నం సుమారు11 గంటల సమయయం వెళు తు మార్గం మధ్యలో ఎండ వడ దెబ్బ తగిలి పడిపోయి చుట్టుపక్కల దగ్గరలో ఎవరు లేనందున ప్రాణాలు కోల్పోయాడు ఇతను గత 20 సంవత్సరముల నుండి తెలుగుదేశం పార్టీకి ఎనలేని సేవలందించిన ఓ మంచి కార్యకర్త ఎంతో ఉత్సాహంతో ప్రతినిత్యం పనిచేసే కార్యకర్త ఆకాల మరణం యు చీడిపాలెం గ్రామస్తులు కన్నిరు మున్నీరు తొవిలపిస్తూన్నారు.

## ఎన్నికల్లో బూత్ స్థాయి కార్యకర్తలే పార్టీకి బలం

**✸ పాడేరు ఎమ్మెల్యే మత్స్యరస విశ్వేశ్వర రాజు**



**స్టాఫ్ రిపోర్టర్,పాడేరు,పెన్ పవర్,జూన్ 02:**రాబోయే స్థానిక సంస్థలు, సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్సీపీ విజయానికి బూత్ లెవెల్ ఏజెంట్లే కీలకమని పాడేరు ఎమ్మెల్యే, అల్లూరి జిల్లా వైఎస్సార్సీపీ అధ్యక్షుడు మత్స్యరాస విశ్వేశ్వర రాజు పేర్కొన్నారు.మంగళవారం పాడేరు వీఆర్ ఫంక్షన్ హాల్‌లో ఆయన ఆధ్వర్యంలో పాడేరు నియోజకవర్గ వైఎస్సార్సీపీ బూత్ లెవెల్ ఏజెంట్లు (బీఎల్ఏలు), ఇంచార్జీలకు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బూత్ స్థాయి కార్యకర్తలే పార్టీకి వెన్నెముకలాంటివారని అన్నారు. రాబోయే స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) ప్రక్రియపై బీఎల్ఏ ఇంచార్జీలు బూత్ స్థాయి నాయకులకు పూర్తి అవగాహన కల్పించాలని సూచించారు. ప్రతి ఓటు విలువైనదని, ఒక్క ఓటు కూడా మిస్ కాకుండా సమష్టిగా పనిచేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో అరకు పార్లమెంట్ పరిశీలకులు చింతలపూడి వెంకటరామయ్య, జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ జల్లిపల్లి సుభద్ర, పాడేరు నియోజకవర్గ పరిశీలకులు ఏడువాక సత్యారావు, మాజీ ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి, మాజీ ఎమ్మెల్యే చెట్టి పాల్గుణతో పాటు బీఎల్ఏ ఇంచార్జీలు, రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ నాయకులు, మండల పార్టీ అధ్యక్షులు, ఎంపీపీలు, జడ్పీటీసీలు, ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు, బూత్ లెవెల్ ఏజెంట్లు పాల్గొన్నారు.

## ఆదివాసీ చట్టాలను నిర్వీర్యం చేయమంటున్న జిల్లా ఉన్నతధికారులు

**✸ భారత్ఆదివాసీపార్టీ రాష్ట్ర అధ్యక్షులు మొట్టడం రాజు బాబు**



**కొయ్యూరు, పెన్ పవర్ జూన్ 2** :ఐదో షెడ్యూల్, భూబదాలయింపు నిషేధ చట్టాలైనా 1917,1/59,1/70 లను నిర్వీర్యం చేయమని జిల్లా ఉన్నతధికారులు తహసీల్దార్, ఉపతహశీల్దార్ లపై మౌఖిక అదేశాలు జారీ చేస్తున్నారని భారత్ ఆదివాసీ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు మొట్టడం రాజబాబు తీవ్రమైన ఆరోపణ చేసారు.కొయ్యూరు మండలంలో గల ఆడాకుల, ఆర్ కొత్తూరు గ్రామాలు సంపూర్ణంగా ఐదో షెడ్యూల్ భూభాగంలో గల ఏజెన్సీ గ్రామాలు. ఆ గ్రామాలలో నివాసం ఉంటున్న గిరిజనేతరులు తాము సాగు చేసుకొంటున్న భూములను వెబ్ ల్యాండ్ లో పెట్టి,పట్టాదారు పాస్ పుస్తకాలు ఇవ్వాలని గత కొంత కాలంగా కోరడం విదితమే. ఐదో షెడ్యూల్డ్ భూబాగంలో ఆదివాసీలకు తప్పా ఇతరులకు ఎటువంటి హక్కులు లేవు, అఖరికీ మైదాన ప్రాంత గిరిజనులకు కూడా ఈ ఐదో షెడ్యూల్డ్ ప్రాంతంలో ఎటువంటి హక్కులు లేవు. కానీ ఆడాకుల, ఆర్.కొత్తూరు గ్రామాలలో నివాసం ఉంటున్న గిరిజనేతరులు ఉమ్మడి విశాఖపట్నం జిల్లా నుండి కొత్తగా ఏర్పడిన అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్లు మారి కొత్త కలెక్టర్ వచ్చినప్పుడల్లా మేం సాగుచేసుకొంటున్న భూములకు పట్టాలు ఇవ్వాలని కోరడం, ఆంధ్రప్రదేశ్ ఆదివాసీ జెఏసి కల్పించుకొని ఈ ప్రాంతం ఐదో షెడ్యూల్డ్ ప్రాంతం, ఇక్కడ గిరిజనేతరులకు భూమి పైనా ఎటువంటి హక్కులు లేవని చెప్పడం జరుగుతుంది.దాంతో జిల్లా కలెక్టర్లు వెనక్కి తగ్గడం జరుగుతుంది.ఐదో షెడ్యూల్డ్,భూబదాలయింపు నిషేధ చట్టాలు 1917,1/59,1/70 మరియు ఐదో షెడ్యూల్ ల గురించి జిల్లా మాజీ కలెక్టర్ దినేష్ కుమార్ కు పూర్తిగా వివరించాం. దాంతో ఆయన కూడా వెనక్కి తగ్గారు.దినేష్ కుమార్ బదిలీపై వెళ్ళగా ఆయన స్థానంలో వచ్చిన కొత్త కలెక్టర్ ని ఆడాకుల, ఆర్ కొత్తూరు గ్రామాల గిరిజనేతరులు కలిసి తమ భూములను వెబ్ ల్యాండ్ లో పెట్టి, పట్టాలివ్వలని గ్రీవెన్స్ కోరారు. గతంలో చాలామంది ఐఏఎస్ అధికారులకు, ప్రజాప్రతినిధులకు ఆడాకుల, ఆర్ కొత్తూరు గ్రామాల గిరిజనేతరులు వినతిపత్రాల ద్వారా తమ భూములకు పట్టాలివ్వాలని కోరారు, కానీ ఐదో షెడ్యూల్ ప్రాంతంలో గిరిజనేతరులకు పట్టాలివ్వడానికి వీలు కుదరదని వెబ్ ల్యాండ్ పెట్టలేదు, పట్టాలివ్వలేదు. ఈ విషయాన్ని ప్రస్తుత జిల్లా అధికారులు తెలుసుకోవాలి. ఈ ప్రాంతం ఐదో షెడ్యూల్డ్ ప్రాంతం. భూబదాలలయింపు నిషేధ చట్టాలకు లోబడి ఉంది. షెడ్యూల్, నాన్ షెడ్యూల్ ప్రాంతాలలో పరిపాలన విధానం వేరు వేరుగా ఉంటుందన్న విషయాన్ని అధికారులు దృష్టిలో పెట్టుకోవాలి, అంతేకానీ తమ కింద స్థాయి అధికారులకు మౌఖిక అదేశాలు ఇచ్చి వెబ్ ల్యాండ్ లో పెట్టాలని, పట్టాలివ్వాలని చూస్తే చట్టపరమైన సమస్యలను ఎదుర్కొవలసి వస్తుందని, ముందుగా మండల స్థాయి అధికారులు ఇరుక్కుంటారని ఆయన హెచ్చరించారు.

## కల్తీ వస్తువులపై గిరిజనులు అప్రమత్తంగా ఉండాలి...!





**మంప ఎస్సై సిధరి శ్రీనివాస్ గిరిజనులకు హితబోధ**

**కొయ్యూరు, పెన్ పవర్ జూన్ 2:** మండలంలోని బూదరాళ్ల పంచాయితీ ?గరిమండ, వారపు సంతల్లో -- ప్రజల సామాజిక పరిస్థితులపై ఆరా, అవగాహన సదస్సు

ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మంప ఎస్సై సిధరి శ్రీనివాస్ గిరిజనులకు అవగాహన కల్పిస్తున్నారు. మంప పోలీస్ స్టేషన్ పరిధిలోని గరిమండ, పిట్టలపాడు గ్రామాలలో నిర్వహించే వారపు సంతలను సందర్శించారు. ఈ సందర్భంగా మారుమూల గ్రామాల నుండి సంతకు వచ్చిన ప్రజలు, వ్యాపారులతో నేరుగా ముఖాముఖి మాట్లాడారు. గిరిజన గ్రామాల్లోని సామాజిక, ఆర్థిక పరిస్థితులను, వారు ఎదుర్కొంటున్న స్థానిక సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

అనంతరం సంతకు వచ్చిన ప్రజలను ఉద్దేశించి పలుఅంశాలపై ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు.

**మహిళలపై నేరాల నివారణ:**
మహిళలు, బాలికల భద్రతకు ప్రభుత్వం, పోలీస్ శాఖ కల్పిస్తున్న రక్షణ చర్యల గురించి వివరించారు. వేధింపులకు గురైతే భయపడకుండా పోలీసులను ఆశ్రయించాలని, అత్యవసర సమయాల్లో పోలీసు సహాయం ఎలా పొందాలో వివరించారు.

**సైబర్ నేరాలు – జాగ్రత్తలు:**
ప్రస్తుత రోజుల్లో పెరుగుతున్న ఆన్‌లైన్ మోసాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. లాటరీల పేరుతో వచ్చే ఫోన్ కాల్స్ నమ్మవద్దని, బ్యాంక్ ఖాతా వివరాలు, ఓటీపీ లు ఎవరికీ చెప్పకూడదని హెచ్చరించారు.

**రహదారి భద్రత:**
వాహనాలు నడిపేటప్పుడు ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని కోరారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, మైనర్లకు వాహనాలు ఇవ్వకూడదని స్పష్టం చేశారు.

**మాదకద్రవ్యాల (డ్రగ్స్/గంజాయి) నిర్మూలన:**
గంజాయి, ఇతర మాదకద్రవ్యాల అలవాట్ల వల్ల యువత జీవితాలు ఎలా నాశనమవుతున్నాయో వివరించారు. గ్రామాల్లో ఎవరైనా గంజాయి విక్రయించినా, రవాణా చేసినా కఠిన చర్యలు ఉంటాయని ఈ సందర్భంగా హెచ్చరించారు.

**ముఖ్య గమనిక:**
మారుమూల గ్రామాల్లో శాంతిభద్రతల పరిరక్షణకు, ప్రజల భద్రతకు మంప పోలీసులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటారు. గ్రామాల్లో ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలు జరిగినా, కొత్త వ్యక్తులు అనుమానాస్పదంగా తిరిగినా వెంటనే డయల్ 112 కి గానీ, మంప పోలీస్ స్టేషన్ నంబరుకు గానీ సమాచారం అందించాలని కోరారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు అత్యంత రహస్యంగా ఉంచబడతాయి అన్నారు.

## కుమ్మరపుట్టులో జూన్ 4న ఎస్ఐఆర్ వర్క్‌షాప్

**ఎన్నికల సన్నాహాల్లో టీడీపీ.. ఎస్ఐఆర్ వర్క్‌షాప్‌కు ఏర్పాట్లు**



**స్టాఫ్ రిపోర్టర్,పాడేరు,పెన్ పవర్,జూన్ 02:**నేడు నిర్వహించాల్సిన ఎస్ఐఆర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) వర్క్‌షాప్‌ను పార్టీ ఆదేశాల మేరకు జూన్ 4వ తేదీ గురువారానికి వాయిదా వేసినట్లు పాడేరు నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జి, మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి తెలిపారు.జూన్ 4న కుమ్మరపుట్టులోని ఆమె క్యాంపు కార్యాలయంలో వర్క్‌షాప్ నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమానికి నియోజకవర్గ పరిధిలోని ఐదు మండలాల టీడీపీ మండల అధ్యక్షులు, క్లస్టర్ ఇన్‌చార్జీలు, యూనిట్ ఇన్‌చార్జీలు, బూత్ కన్వీనర్లు, గ్రామ కమిటీ అధ్యక్షులు, కుటుంబ సాధికారత సారథులు, బీఎల్ఏలు, ఎంపీపీలు, జడ్పీటీసీలు, మాజీ ప్రజాప్రతినిధులు, సర్పంచులు, మాజీ సర్పంచులు, వివిధ హోదాల్లో ఉన్న చైర్మన్లు, డైరెక్టర్లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు తప్పనిసరిగా హాజరుకావాలని కోరారు.

## ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలి



**ఆర్టీసీ రీజనల్ మేనేజర్ అప్పలనాయుడు**

**విశాఖ దక్షిణం, పెన్ పవర్, జూన్ 02 :** ఏపీఎస్ఆర్టీసీ విశాఖపట్నం రీజనల్ మేనేజర్ బి. అప్పలనాయుడు మంగళవారం జిల్లా పరిధి లోని సేఫ్టీ డ్రైవింగ్ ఇన్‌స్పెక్టర్లతో సమీక్ష సమా వేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి డిపోలో వాహనాల పరిస్థితి ని ఎప్పటికప్పుడు పరిశీలించి మెరుగుపరచా లని సూచించారు.డ్రైవర్లకు నిరంతరం శిక్షణ కార్యక్రమాలు నిర్వహించి, ఏకాగ్రత లోపంతో లేదా నిబంధనలకు విరుద్ధంగా వాహనాలు నడిపే వారిని గుర్తించి ప్రత్యేక శిక్షణ ద్వారా వారి పనితీరును మెరుగుపరచాలని ఆదేశించారు. అలాగే అసిస్టెంట్ ఇంజనీర్లు మెకానికల్, అసిస్టెం ట్ మేనేజర్లు ట్రాఫిక్‌తో సమావేశమై రోడ్డు ప్రమా దాల తగ్గింపుపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.రోడ్డు మార్జిన్లు, ట్రాఫిక్ సంకేతా లను గమనిస్తూ పోలీసు శాఖ జారీ చేసే సూచ నలను తప్పనిసరిగా పాటించాలని, బస్టాప్‌లు, బస్ స్టేషన్లు, పాదచారుల క్రాసింగ్‌ల వద్ద అత్యంత అప్రమత్తంగా వ్యవహరించాలని డ్రైవర్లకు తెలియజేయాలన్నారు. ప్రయాణికుల భద్రతకు ప్రాధాన్యం ఇస్తూ నిర్దేశిత వేగ పరిమితులను ఖచ్చితంగా పాటించాలని సూచించారు.నిబంధనల ఉల్లంఘనలపై అవసరమైన హెచ్చరికలు జారీ చేయాలని అధికారులకు ఆదేశించారు.

ఈ సమావేశంలో డిప్యూటీ చీఫ్ ట్రాఫిక్ మేనేజర్ కె. పద్మావతి, డిప్యూటీ చీఫ్ మెకానికల్ ఇంజనీర్ ఎ. గంగాధర్, సూపర్వైజర్లు, సేఫ్టీ డ్రైవింగ్ ఇన్‌స్పెక్టర్లు మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.

## మలేరియాను నిర్మూలిద్దాం - ఆరోగ్యాన్ని కాపాడుకుందాం.....

**✸ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య అధికారి డాక్టర్ ప్రసన్న కుమార్.....**




**నాతవరం, పెన్ పవర్ (జూన్ 02)** జూన్ 1వ తేదీ నుండి 30 తేదీ వరకు మలేరియా మహోత్సవాలులో భాగంగా మంగళవారం పీహెచ్సీ నుండి బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించారు.మలేరియా నివారణ మరియు నియంత్రణపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ర్యాలీ నిర్వహించారు. "మలేరియాను అరికడదాం – – ఆరోగ్యాన్ని కాపాడుకుందాం", "దోమల నివారణే మలేరియా నివారణ" వంటి నినాదాలతో ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా డాక్టర్ కే.ప్రసన్నకుమార్ మాట్లాడుతూ మలేరియా దోమల ద్వారా వ్యాపించే వ్యాధి అని జ్వరం,చలి,తలనొప్పి వంటి లక్షణాలు కనిపించిన వెంటనే సమీప ఆరోగ్య కేంద్రంలో రక్త పరీక్షలు చేయించుకోవాలని సూచించారు.ఇంటి పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చూడాలని దోమతెరలు మరియు దోమల నివారణ చర్యలను తప్పనిసరిగా పాటించాలని తెలిపారు.

మలేరియా రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. మఈ కార్యక్రమంలో డాక్టర్ కె ,వి నాగభూషణరావు,ఎంపీహెచ్ఓ కెవి రమణ,పీహెచ్ఎన్ కె.త్రివేణి,హెల్త్ అసిస్టెంట్లు పి.బైరాగి,కాశపు ప్రసాద్, టెక్నీషియన్లు,ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎం లు ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.ద

## శ్రీ మత్స్యమాడుగులమ్మ ఎలక్ట్రికల్ మరియు ప్లంబింగ్ యూనియన్ నెలవారీ కార్యక్రమం



**జి.మాడుగుల.పెన్ పవర్.**అల్లూరి జిల్లా యూనియన్ అధ్యక్షులు కొట్టగుల్లి రామారావు మరియు పాడేరు మండల ఉప అధ్యక్షులు శ్రీనివాస రావు ని జి మాడుగుల మండల యూనియన్ సభ్యులు సగర్వంగా ఆహ్వానం పలికి జి.మాడుగుల మండలం లో జరిగిన నెలవారీ సమావేశం ఏర్పాటు చెయ్యడం జరిగింది ఈ కార్యక్రమం లో యూనియన్ సభ్యులు కు వారి సూచనలు తెలియజేస్తూ మండలం లోని సభ్యత్వం పొందిన సభ్యులు కు గుర్తింపు కార్డులు ఇవ్వడం జరిగినది అలాగే మండలం లో జరిగే ఒప్పుకున్నా పనులు సకలం లో సరిసెయ్యాలని తెలియజేసారు ఈ కార్యక్రమం లో జి మాడుగుల మండల అధ్యక్షులు వాసు మాట్లాడుతూ నెలవారీ యూనియన్ సమావేశం నకు సభ్యులు అందరు తప్పకుండ రావాలని కోరారు

అలాగే యూనియన్ ప్రెసిడెంట్ జగదీష్ మాట్లాడుతూ ప్రతి యొక్క సభ్యులు ఈశ్రమ్ కార్డు మరియు లేబర్ కార్డు తప్పనిసరిగా చేయించుకోవాలని తెలియజేసారు ఈ కార్యక్రమం లో నాయుడు దేవరాజు మురళి జాన్ మిగతా యూనియన్ సభ్యులు అందరు పాల్గొన్నారు

# విత్తనాల బంతులతో పర్యావరణాన్ని పరిరక్షించుదాం.

**సామాజిక వనాలు విత్తనాల బంతులతో పెంచుదాం.**

**ప్రతి ఒక్కరూ పర్యావరణ హితంగా జీవించాలి.**

**మన చేతుల్లోనే మన వాతావరణం.**

**చింతపల్లి ఫారెస్ట్ డివిజనల్ అధికారి నరసింహారావు.**



**చింతపల్లి పెన్ పవర్ జూన్ 2**
విత్తనాల బంతులతో పర్యావరణాన్ని పరిరక్షించుదాం అని చింతపల్లి జిల్లా అటవీ శాఖ అధికారి నరసింహరావు పిలుపునిచ్చారు. మంగళవారం సాయంత్రం అటవీ శాఖ కార్యాలయం వద్ద గ్రీన్ క్లైమేట్ టీం ఎన్జిఒ వ్యవస్థాపక కార్యదర్శి జెవి రత్నం నేతృత్వంలో విత్తనాల బంతులు తయారు చేసిన తర్వాత ఆయన మాట్లాడారు. సామాజిక వనాలు విత్తనాల బంతులతో పెంచుదాం అన్నారు. ప్రతి ఒక్కరూ పర్యావరణ హితంగా జీవించాలి అని కోరారు. మన చేతుల్లోనే మన వాతావరణం ఉంటుంది అని వివరించారు. విత్తనాల బంతులతో పచ్చదనం పెంపొందించుదాం అని. 70 శాతం ఆవు పేడ, 30 శాతం మట్టి, 3 విత్తనాలు వినియోగించి విత్తనాల బంతులు తయారు చేయాలి అని కోరారు.

గ్రీన్ క్లైమేట్ టీం ఎన్జిఒ వ్యవస్థాపక కార్యదర్శి జెవి రత్నం విత్తనాల బంతులు తయారు చేయడం గురించి అవగాహన కల్పించడం జరుగింది. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రకృతి ఆధారంగా బ్రతికె మనం ప్రకృతి వనరులను కాపాడుకోవాలి అని పిలుపునిచ్చారు. వేడెక్కుతున్న శీతోష్ణస్థితిని చల్లపరిచేందుకు ప్రతి ఒక్కరూ విత్తనాల బంతులతో సామాజిక వనాలు పెంపొందించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో రేంజ్ అధికారులూ, సెక్షన్ అధికారులు, వన సంరక్షణ సంస్థల ప్రతినిధులు, ఇతర సిబ్బంది పాల్గొని మాట్లాడారు.

03
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
కోర్టు పబ్లికేషన్ యాడ్స్
కేవలం
యాడ్ 500/-
'పో. 12 సెం.మీ, వె. 8 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి '
93948 55244
షరతులు వర్తిస్తాయి

## పోలవరం జిల్లాలో తొలి అక్రెడిటేషన్ కార్డుల పంపిణీ





- **109 మంది పాత్రికేయులకు గుర్తింపు కార్డుల అందజేత**
- **బాధ్యతాయుత జర్నలిజంతో ప్రజలకు సేవ చేయాలి**
- **కలెక్టర్ కె. దినేష్ కుమార్**

**గంగవరం /రంపచోడవరం, పెన్ పవర్, జూన్ 2** : నూతనంగా ఏర్పడిన పోలవరం జిల్లాలో తొలి అక్రెడిటేషన్ గుర్తింపు కార్డులను పాత్రికేయులకు అందజేయడం సంతోషకరమని జిల్లా కలెక్టర్ కె. దినేష్ కుమార్ అన్నారు. మంగళవారం రంపచోడవరం ఐటీడీఏ సమావేశ మందిరంలో నిర్వహించిన కార్యక్రమంలో వివిధ మీడియా సంస్థలకు చెందిన అర్హత సాధించిన పాత్రికేయులు, వీడియో మరియు ఫోటో జర్నలిస్టులకు అక్రెడిటేషన్ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లా కేంద్రం, నియోజకవర్గాలు, 12 మండలాల్లో పనిచేస్తున్న పాత్రికేయుల్లో అర్హత సాధించిన 109 మందికి సమాచార, పౌరసంబంధాల శాఖ ఆధ్వర్యంలో అక్రెడిటేషన్ కార్డులు జారీ చేసినట్లు తెలిపారు. ప్రజా సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లడంతో పాటు ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు చేరవేయడంలో మీడియా కీలక పాత్ర పోషిస్తోందన్నారు. నూతన పోలవరం జిల్లా సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వ యంత్రాంగంతో పాటు పాత్రికేయులు కూడా సహకరించాలని కోరారు. వాస్తవ సమాచారాన్ని ప్రజలకు అందిస్తూ బాధ్యతాయుత జర్నలిజాన్ని కొనసాగించాలని సూచించారు. సిబ్బంది కొరత, మౌలిక సదుపాయాల పరిమితులు ఉన్నప్పటికీ అక్రెడిటేషన్ కార్డుల జారీ ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేసిన సమాచార, పౌరసంబంధాల శాఖ అధికారులను కలెక్టర్ అభినందించారు.

కార్యక్రమంలో జిల్లా సమాచార, పౌరసంబంధాల అధికారి ఎం. లక్ష్మణ చార్యులు, అక్రెడిటేషన్ కమిటీ సభ్యులు, వివిధ మీడియా సంస్థల ప్రతినిధులు, పాత్రికేయులు పాల్గొన్నారు.

## ఇండియన్ ఐకాన్ అవార్డు అందుకున్న మహంతీర్




**తాడేపల్లిగూడెం. పెన్ పవర్. జూన్ 02:** సామాజిక సేవ, యువజన సాధికారత నాయకత్వ రంగాలలో విశిష్ట సేవలను అందిస్తున్న వింగ్స్ ఆఫ్ ఓల్డ్ స్టూడెంట్స్ అసోసియేషన్ వ్యవస్థాపకుడు చిరివెళ్ల సాయి మహంతీర్ ప్రతిష్టాత్మక మైన "ఇండియన్ ఐకాన్ అవార్డు 2026"ను అందుకున్నారు. హైదరాబాద్‌లోని విశ్వేశ్వ రయ్య భవన్‌లో ఘనంగా నిర్వహించిన అవార్డుల ప్రదానోత్సవంలో "ఎక్సెలెన్స్ ఇన్ యూత్ లీడర్షిప్ అండ్ కమ్యూనిటీ సర్వీస్ " విభాగం లో ఆయనకు ఈ గౌరవం లభిం చింది. భారతదేశ వ్యాప్తంగా యువతలో స్ఫూర్తిని నింపు తూ, విద్య, సామాజిక సేవ, నాయకత్వ వికాసం, విద్యార్థు ల సంక్షేమం సమాజాభివృద్ధి కోసం ఆయన చేపట్టిన కార్యక్రమాలను గుర్తిస్తూ ఈ అవార్డును ప్రదానం చేశారు. ఇండియన్ ఐకాన్ అవార్డ్స్ 2026 దేశవ్యాప్తంగా వివిధ రంగాలలో విశిష్ట కృషి చేస్తున్న వ్యక్తులను సత్కరించే వేదికగా నిర్వహించబడింది. ఈ సంద ర్భంగా చిరివెళ్ల సాయి మహం తీర్ మాట్లాడుతూ, ఈ విజ యానికి ముఖ్యకారకులు జన్మనిచ్చిన తల్లిదండ్రులు చిరివెళ్ల సుభాష్ చంద్ర బోస్ నాగమణి అని చెప్పారు. అసోసియేషన్ చైర్మన్ కారంగుల ఇంద్రనీల్ శివ వర ప్రసాద్ కి కృతజ్ఞతలు తెలిపారు, ఈ అవార్డు తన వ్యక్తిగత విజయమే కాకుండా వింగ్స్ ఆఫ్ ఓల్డ్ స్టూడెంట్స్ అసోసియేషన్ కుటుంబ సభ్యులు, వలంటీర్లు, మిత్రులు, శ్రేయోభిలాషులు, స్పాన్సర్ల, సమాజ సేవలో భాగస్వాములైన ప్రతి ఒక్కరికీ దక్కిన గౌరవమని పేర్కొన్నా రు. యువతలో సేవా భావం, నాయకత్వ లక్షణాలు పెంపొందించేందుకు మరింత అంకితభావంతో పనిచేస్తానని తెలిపారు. విద్యార్థులు, యువత సమాజ హితానికి కట్టుబడి పనిచేస్తూ అనేక సేవా కార్యక్రమాలను విజయవంతం గా నిర్వహించిన సాయి మహంతీర్‌కు ఈ అవార్డు రావడం పట్ల పలువురు ప్రజాప్రతినిధులు, విద్యావేత్తలు, సామాజిక కార్యకర్తలు యువజన సంఘాల నాయకులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు. ఈ పురస్కారం ద్వారా ఆయన సేవలకు జాతీయ స్థాయిలో గుర్తింపు లభించడం పట్ల అసోసియేషన్ సభ్యులు ఆనందం వ్యక్తం చేశారు.

## అంగన్‌వాడీ కేంద్రాల్లో కృత్రిమ మేధస్సు ఆధారిత సేవలు

- **చిన్నారుల ఆరోగ్య పర్యవేక్షణకు ఏఐ సాంకేతికత వినియోగం**
- **జిల్లా శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్టు డైరెక్టర్ కె. ఉమా**




**గంగవరం /రంపచోడవరం, పెన్ పవర్, జూన్ 2 :** పోలవరం జిల్లాలోని 12 మండలాల అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారుల ఆరోగ్య స్థితి, ఎదుగుదల, పోషకాహార పరిస్థితులను మరింత సమర్థవంతంగా పర్యవేక్షించేందుకు కృత్రిమ మేధస్సు (ఏఐ) ఆధారిత స్క్రీనింగ్ విధానాన్ని అమలు చేస్తున్నట్లు జిల్లా శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్టు డైరెక్టర్ కె. ఉమా తెలిపారు. మంగళవారం స్థానిక ఐటీడీఏ సమావేశ మందిరంలో డీఎంహెచ్‌వో, సీడీపీఓలు, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు, అంగన్‌వాడీ కార్యకర్తలతో నిర్వహించిన అవగాహన, శిక్షణ కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మహిళా, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సమగ్ర శిశు అభివృద్ధి సేవల విభాగం ద్వారా ఏఐ ఆధారిత స్క్రీనింగ్ విధానాలపై శిక్షణ అందిస్తున్నట్లు తెలిపారు. ప్రతి అంగన్‌వాడీ కేంద్రంలో 0 నుంచి 6 సంవత్సరాల పిల్లల ఆరోగ్య సూచికలను విశ్లేషించి, ఆరోగ్య సమస్యలను ముందుగానే గుర్తించి తగిన చర్యలు చేపట్టేందుకు ఈ విధానం ఉపయోగపడుతుందని చెప్పారు. అంగన్‌వాడీ సేవలను మరింత పారదర్శకంగా, సమర్థవంతంగా అమలు చేయడంలో ఈ సాంకేతికత కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. జూన్ 5 నుంచి 10వ తేదీ వరకు మండల స్థాయిలో అంగన్‌వాడీ కార్యకర్తలకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఈ శిక్షణ ద్వారా పొందిన పరిజ్ఞానాన్ని క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా వినియోగించాలని సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో డీఎంహెచ్‌వో పి. సరిత, సీడీపీఓలు సుచరిత ఆదిలక్ష్మి, మల్లిక, జయలక్ష్మి, అరుణ, క్రాంతికుమారి, అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు తదితరులు పాల్గొన్నారు.

## క్రీడల అభివృద్ధికి రూ.2 కోట్లు

- **ప్రతి మండలంలో నాలుగు క్రీడా మైదానాల ఏర్పాటు**
- **గ్రామీణ యువతను జాతీయ స్థాయికి తీర్చిదిద్దడమే లక్ష్యం**
- **కలెక్టర్ కె. దినేష్ కుమార్**

**గంగవరం /రంపచోడవరం, పెన్ పవర్, జూన్ 2 :** పోలవరం జిల్లాలో క్రీడల అభివృద్ధికి రూ.2 కోట్లు మంజూరు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ కె. దినేష్ కుమార్ తెలిపారు. జిల్లాలో క్రీడా మౌలిక సదుపాయాల కల్పనతో పాటు గ్రామీణ, గిరిజన యువతలో క్రీడాస్ఫూర్తిని పెంపొందించేందుకు ప్రత్యేక కార్యాచరణ చేపడుతున్నట్లు వెల్లడించారు.

మంగళవారం స్థానిక ఐటీడీఏ సమావేశ మందిరంలో గిరిజన క్రీడల అధికారి, జిల్లా క్రీడల అధికారి, ఫిజికల్ డైరెక్టర్లు, పీఈటీలతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో కలెక్టర్ మాట్లాడారు. జిల్లాలోని 12 మండలాల్లో ఒక్కో మండలానికి నాలుగు చొప్పున క్రీడా మైదానాలు ఏర్పాటు చేసి, ఒక్కో మైదాన అభివృద్ధికి రూ.4 లక్షలు కేటాయిస్తున్నట్లు తెలిపారు. "మా ఊరి క్రీడా మైదానం" కార్యక్రమం ద్వారా విద్యార్థులు విద్యతో పాటు క్రీడల్లోనూ ప్రతిభ కనబరిచేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండి క్రీడల వైపు ఆకర్షితులయ్యేలా గ్రామస్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. గ్రామ స్థాయిలో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను మండల, జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలకు తీసుకెళ్లే విధంగా ప్రత్యేక శిక్షణ, ప్రోత్సాహం అందించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. గిరిజన యువతీ యువకులు జాతీయ స్థాయి పోటీల్లో రాణించేలా అవసరమైన అవకాశాలు కల్పిస్తామని పేర్కొన్నారు. సమావేశంలో గిరిజన క్రీడల అధికారి ఎస్.పీ. రమణ, జిల్లా క్రీడల అధికారి సతీష్ కుమార్, ఫిజికల్ డైరెక్టర్లు వెండిల కృష్ణారావు, కె. పోతురాజు, మంగయమ్మ తదితరులు పాల్గొన్నారు.

## 93వ వారానికి చేరిన ప్రసాద వితరణ.



**తాడేపల్లిగూడెం. పెన్ పవర్. జూన్ 02:** తాడేపల్లిగూడెం ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో గల వెంకటేశ్వరస్వామి ఆలయం వద్ద గల ఆంజనేయ స్వామి వద్ద రిటైర్డ్ ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో 93 వారాలుగా ప్రతి మంగళవారం ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహిస్తున్నారు. పలువురు దాతలు సహాయ సహకారాలతో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమానికి ఈ వారం దాతలుగా ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ రాష్ట్ర మహిళ అధ్యక్షురాలు మండ పద్మావతి, రాష్ట్ర ఉపాధ్యక్షురాలు మానేపల్లి వేద రాజేశ్వరి ప్రసాద వితరణకు సహకరించారని ఆర్టీసీ రిటైర్డ్ ఎంప్లాయిస్ యూనియన్ నిర్వాహకులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండ పద్మావతి మాట్లాడుతూ 93 వారాలుగా వీరి బృందం చేస్తున్న సేవలను కొనియాడారు. తమ వంతుగా తాము కూడా సహాయ సహకారాలు అందించాలని ప్రసాద వితరణ ఇచ్చినట్లుగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యాక్షరాలు శారదారాణి, కార్యదర్శి యలమర్తి భాస్కరి, రాష్ట్ర ఆధ్యాత్మిక తరంగాల కోఆర్డినేటర్ కొండూరు శ్రీలక్ష్మి, రాష్ట్ర ఈసీ మెంబర్లు కునల కళ్యాణి, గమిని మహాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు. నవరత్నాల టీం ఆధ్వర్యంలో ప్రతి శనివారం అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్న దానికి దాతలు ముందుకు వస్తే 94418 58077 కు సంప్రదించాలని మండ పద్మావతి సూచించారు.

## వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, టౌన్ ఇన్చార్జిలతో బూత్ లెవెల్ ఏజెంట్లకు ప్రక్రియపై అవగాహన సదస్సు





**తాడేపల్లిగూడెం. పెన్ పవర్. జూన్ 02** తాడేపల్లిగూడెం రూరల్ మండలం గౌడ్ సంఘం ముఖ్య నాయకులు పెద్దలు మన తాడేపల్లిగూడెం వైస్సార్సీపీ ఇంచార్జ్ వడ్డీ రఘురామ్ నాయుడు గారిని 300 మంది మర్యాదపూర్వకంగా కలవడం జరిగినది.

ఈ సందర్భంగా గౌడ్ సామాజిక వర్గానికి పార్టీలో తగిన ప్రాధాన్యత కల్పించడంతో పాటు, నాయకులకు సముచిత గుర్తింపు మరియు అవకాశాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ బలోపేతం కృషి చేయాలని వైయస్ జగన్మోహన్ రెడ్డి మళ్లీ సీఎం అయ్యే వరకు ఆహ్వానిశలు పనిచేయాలని వారికి సూచించారు.

## ఓటరు మ్యాపింగ్ పై సమీక్ష...!

- **అలసత్వం వహిస్తే కఠిన చర్యలు తాసిల్దార్ మురళి బాబు హెచ్చరిక**



**కొయ్యూరు, పెన్ పవర్ జూన్ 2:** ఓటరు మ్యాపింగ్ పై అలసత్వం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటానని కొయ్యూరు తాసిల్దార్ మురళి బాబు హెచ్చరించారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో బూత్ స్థాయి అధికారులు మరియు సూపర్వైజర్ లతో ఓటరు జాబితా నందు ఎలెక్టోరల్ మాపింగ్ విషయమై పెండింగ్ ను సత్వరమే పూర్తి చేసి ఎస్ఐఆర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) ను పూర్తీ చేయాలని కోరారు. ఈ విషయంలో ఎటువంటి అలసత్వం వహిస్తే ఉన్నత అధికారుల దృష్టికి తీసుకొని వెళ్లి తగు చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా హెచ్చరించారు.

# ప్రజా సమస్యల పరిష్కారం దిశగా 12 నుంచి మన వార్డు - మన ఆదిరెడ్డి

**మీడియా సమావేశంలో నగర తెలుగుదేశం నాయకులు**

**రాజమహేంద్రవరం , పెన్ పవర్, జూన్ 2:**నగరంలో ప్రజా సమస్యల పరిష్కారం దిశగా వినూత్నంగా నగర శాసనసభ్యులు ఆదిరెడ్డి శ్రీనివాసు ఆధ్వర్యంలో ఈ నెల 12వ తేదీ నుంచి మన వార్డు – మన ఆదిరెడ్డి" కార్యక్రమం ప్రారంభమవుతుందని నగర తెలుగుదేశం అధ్యక్షులు మజ్జి రాంబాబు, గౌతమి జీవ కారుణ్య సంఘం చైర్మన్ వర్రే శ్రీనివాసరావు లు తెలిపారు. మంగళ వారం స్థానిక గోరక్షణపేటలోని శ్రీకారం ఫంక్షన్ హాల్లో మీడియా సమావేశంలో మజ్జి రాంబాబు మాట్లాడుతూ , ప్రతి వార్డులో కార్యకర్తలను, నాయకులను కలిసి వారి వ్యక్తిగత, కుటుంబ, రాజకీయ సమస్యలను పరిష్కరించడానికి ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు చెప్పారు. ఈ నెల 12వ తేదీ నుంచి ప్రారంభమయ్యే "మన వార్డు -- మన ఆదిరెడ్డి" కార్యక్రమానికి సంబంధించిన నెలరోజుల షెడ్యూల్‌ను విడుదల చేసారు. మొదటి విడతలో 1, 2 వార్డులు, 21, 22, 23 వార్డులు

రెండవ వారం లో 38, 40 వార్డులు, 45, 46 వార్డులు

మూడవ వారం లో47, 44 వార్డులు,14, 15 వార్డులు,

నాల్గవ వారం లో48, 49 వార్డులు ,24, 25 వార్డుల్లో కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. బడుగు బలహీన వర్గాల ప్రాంతాలలోని తాగునీరు, డ్రైనేజీ, విద్యుత్తు సమస్యలను గుర్తించి పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. చిరు వ్యాపారుల ఇబ్బందులను పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. సారా నిర్మూలన, శాంతిభద్రతల పరిరక్షణ అంశాలపై ఎమ్మెల్యే



ఆదిరెడ్డి శ్రీనివాస్ దృష్టి సారిస్తున్నా రన్నారు. వర్రే శ్రీనివాసరావు మాట్లాడుతూ నగర అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారం, పార్టీ కార్యకర్తల సంక్షేమం లక్ష్యంగా ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ చేపట్టిన "మన వార్డు – మన ఆదిరెడ్డి" కార్యక్రమానికి ప్రజలు, పార్టీ శ్రేణులు సహకారం అందించాలని పిలుపు నిచ్చారు. మీ భద్రత నా బాధ్యత" ద్వారా ఎమ్మెల్యే శ్రీనివాస్ ప్రజల్లో భద్రతాభావాన్ని పెంచారని, నగరంలో క్రైమ్ రేట్ తగ్గిదన్నారు. నగరంలోని పార్కుల అభివృద్ధికి ప్రజలకు ఆహ్లాద వాతావరణాన్ని కల్పిస్తున్నారన్నారు. యువతలో క్రీడాస్ఫూర్తిని , క్రీడా మైదానాల అభివృద్ధికి కృషి చేస్తున్నారని తెలిపారు. అన్ని శాఖల అధికారులతో పాటు కూటమి పార్టీలైన టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులతో కలిసి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నారన్నారు. అనంతరం "మన వార్డు – మన ఆదిరెడ్డి" కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సమావేశంలో తెలుగుదేశం పార్టీ నాయకులు ద్వారా పార్వతి సుందరి, కోరుమిల్లి విజయశేఖర్, కదలి రామకృష్ణ, తంగెళ్ల బాబీ, కోసూరి చండిప్రియ, కప్పల వెలుగు కుమారి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా హాలో కిడ్స్ ఫ్రీబర్డ్ ప్రీ స్కూల్‌లో వేసవి శిబిరం ముగింపు ఉత్సవం



**రాజమహేంద్రవరం, పెన్ పవర్, జూన్ 2 :**నగరంలోని హలో కిడ్స్ ఫ్రీబర్డ్ ప్రీ స్కూల్ ఆధ్వర్యంలో నిర్వహించిన వేసవి శిబిరం -- 2026 ముగింపు ఉత్సవం కార్యక్రమం ఘనంగా జరిగింది. ఏప్రిల్ 27వ తేదీ నుండి మే 26వ తేదీ వరకు 4 నుండి 13 సంవత్సరాల లోపు పిల్లల కోసం ప్రత్యేకంగా నిర్వహించిన ఈ వేసవి శిబిరం విద్యార్థుల ప్రతిభా వికాసానికి వేదికగా నిలిచింది.

పిల్లల సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా కాలిగ్రఫీ, శ్లోకాలు, చెస్, ఆర్ట్స్ అండ్ క్రాఫ్ట్స్, డ్రాయింగ్, డాన్స్, కరాటే, టైక్వాండో, ఆర్చరీ, బాక్సింగ్, యోగా తదితర విభాగాల్లో నిపుణుల ఆధ్వర్యంలో శిక్షణ అందించారు. చిన్నారుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసి, ఆత్మవిశ్వాసం, క్రమశిక్షణ, పోటీ తత్వం పెంపొందించే విధంగా పలు పోటీలు నిర్వహించారు.

వేసవి శిబిరం ముగింపు సందర్భంగా మే 26న నిర్వహించిన ముగింపు ఉత్సవం లో విద్యార్థుల ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులకు మెడల్స్, సర్టిఫికెట్లు, మెమెంటోలు అందజేసి అభినందించారు.

ఈ సందర్భంగా శిక్షకులను ఘనంగా సత్కరించారు. డాన్స్ మాస్టర్ కర్రి కాశీ విశ్వనాథం, కరాటే గురువు సీలం వెంకట్రావు, చెస్ ట్రైనర్ దువ్వూరి రాజ్ కుమార్, ఆర్ట్స్, క్రాఫ్ట్స్ , శ్లోకాల శిక్షకురాలు సంతోషి అందించిన సేవలను ప్రశంసించారు.

10వ తరగతి పరీక్షల్లో 585 మార్కులు సాధించిన విద్యార్థిని సిహెచ్ భార్గవి ను ప్రత్యేకంగా సన్మానించారు. ఈ కార్యక్రమం హలో కిడ్స్ ఫ్రీబర్డ్ ప్రీ స్కూల్ డైరెక్టర్ ఎస్. విజయలక్ష్మి , కరస్పాండెంట్ ఇందిరా కుమారి ఆధ్వర్యంలో విజయవంతంగా నిర్వహించారు . వేసవి శిబిరం విజయవంతానికి సహకరించిన సిబ్బంది, తల్లిదండ్రులు, శిక్షకులు , విద్యార్థులు, పాఠశాల యాజమాన్యం ధన్యవాదాలు తెలియజేసింది.

# ఎల్‌నినో ను ఎదుర్కొనేందుకు ప్రకృతి వ్యవసాయమే ఉత్తమ మార్గం -కలెక్టర్ కీర్తి చేకూరి



**రాజమహేంద్రవరం, పెన్ పవర్, జూన్ 2:**వాతావరణ మార్పులు, ఎల్‌నిన్యో ప్రభావాల కారణంగా వ్యవసాయ రంగం ఎదుర్కొంటున్న సవాళ్లను అధిగమించేందుకు ప్రకృతి వ్యవసాయ పద్ధతులు రైతులకు భరోసానిచ్చే మార్గమని జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి అన్నారు. 2026–27 సంవత్సరానికి సంబంధించి ఎల్‌నిన్యో పరిస్థితులు, ప్రకృతి వ్యవసాయ అనుకూలతపై రూపొందించిన పుస్తకాన్ని ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, వర్షపాతం అనిశ్చితంగా ఉండే పరిస్థితుల్లో నేలలో తేమ నిల్వ, పంటల వైవిధ్యం, తక్కువ ఖర్చుతో అధిక దిగుబడులు సాధించే ప్రకృతి వ్యవసాయ విధానాలను రైతులు విస్తృతంగా అవలంబించాలని సూచించారు. ఎల్‌నిన్యో ప్రభావంతో ఋతుపవనాల ఆలస్యం, పొడి విరామాలు, అధిక ఉష్ణోగ్రతలు వంటి పరిస్థితులు ఏర్పడే అవకాశం ఉన్నందున ముందస్తు ప్రణాళికతో సాగు చేపట్టాలని తెలిపారు.

ప్రకృతి వ్యవసాయంలో ప్రీ–మాన్సూన్ డ్రై సోయింగ్, విత్తన గుళికలు, డ్రాట్ ప్రూఫ్ నమూనాలు, అర్ధచంద్రాకార సాగు విధానాలు, వర్షాధార సాగునీటి పరిస్థితులకు అనుగుణమైన ప్రత్యేక నమూనాలు రైతులకు ఉపయోగకరంగా ఉంటాయన్నారు. రైతు సాధికార సంస్థ ఆధ్వర్యంలో రైతు సేవా కేంద్రాల సమన్వయంతో గ్రామస్థాయిలో విస్తరించి రైతులకు అవసరమైన సాంకేతిక మార్గదర్శకాలు అందించనున్నట్లు తెలిపారు. ప్రకృతి వ్యవసాయం ద్వారా నేల సారం మెరుగుపడుతుందని రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ వై. మేఘా స్వరూప్, ఇంచార్జి డీఆర్వో ఎస్. భాస్కర్ రెడ్డి, ఎస్డిసి ఎమ్ ఆర్ ఆర్ ప్రేమ్ కుమార్, జిల్లా వ్యవసాయ అధికారి వెంకటేశ్వరరావు, డీపీఎం బి. తాతారావు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ స్థాయిలో రాణించిన గిరిజన విద్యార్థినులకు కలెక్టర్ సన్మానం



**విద్యతో పాటు క్రీడల్లోనూ ప్రతిభ కనబరిచేలా చర్యలు**

**కలెక్టర్ కె. దినేష్ కుమార్**

**గంగవరం /రంపచోడవరం, పెన్ పవర్, జూన్ 2** : ఏజెన్సీ ప్రాంతంలోని గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు విద్యతో పాటు క్రీడల్లోనూ ప్రోత్సాహం అందించి జాతీయ స్థాయిలో రాణించేలా చర్యలు చేపడుతున్నామని పోలవరం జిల్లా కలెక్టర్ కె. దినేష్ కుమార్ తెలిపారు. మంగళవారం స్థానిక ఐటీడీఏ సమావేశ మందిరంలో నిర్వహించిన కార్యక్రమంలో చింతూరు డివిజన్ వి. ఆర్. పురం గిరిజన సంక్షేమ శాఖ బాలికల ఆశ్రమ పాఠశాలకు చెందిన విద్యార్థినులు మడకం సురేఖ, బంధం సరితలను కలెక్టర్ ఘనంగా సన్మానించారు. ఇటీవల పుదుచ్చేరిలో మే 16, 17 తేదీల్లో నిర్వహించిన సెకండ్ అండర్–15 రేజ్లింగ్ ఛాంపియన్‌షిప్--2026లో మడకం సురేఖ 33 కిలోల విభాగంలో రజత పతకం సాధించగా, బంధం సరిత 36 కిలోల విభాగంలో పతకం సాధించి జిల్లాకు గౌరవం తీసుకువచ్చారు. ఈ సందర్భంగా కలెక్టర్ వారికి శాలువాలు కప్పి, పుష్పగుచ్ఛాలు అందించి, ప్రశంసాపత్రాలు ప్రదానం చేసి అభినందించారు. పోలవరం జిల్లాలోని ప్రభుత్వ ఆశ్రమ పాఠశాలల విద్యార్థులతో పాటు బడి బయట ఉన్న పిల్లలకు కూడా క్రీడలపై ఆసక్తి పెంపొందించేలా ప్రత్యేక శిక్షణ, ప్రోత్సాహక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. వివిధ క్రీడల్లో ప్రతిభ కనబరిచే విద్యార్థులను గుర్తించి ఉన్నత స్థాయికి తీసుకెళ్లేందుకు చర్యలు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఫిజికల్ డైరెక్టర్ మడకం భద్రమ్మ, పీఈటీ శివకుమార్, పీడీలు పోతురాజు, వెండిల కృష్ణారావు, మిత్తివాడ చిన్న సోమిరెడ్డి, మంగయమ్మ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ మహిళల, జీవనోపాధుల ఆర్థిక స్వావలంబన లక్ష్యం : సెర్ప్ సీఈఓ వాకాటి కరుణ





**రాజమహేంద్రవరం, పెన్ పవర్, జూన్ 2:**గ్రామీణ పేద కుటుంబాల ఆర్థికాభివృద్ధి, మహిళల స్వయం సమృద్ధి, స్థిరమైన జీవనోపాధుల కల్పన లక్ష్యంగా ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను సమర్థవంతంగా ప్రజలకు చేరవేయాలని రాష్ట్ర గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ ముఖ్య కార్యనిర్వాహణ అధికారి వాకాటి కరుణ అధికారులకు సూచించారు. మహిళల సాధికారతకు రుణాల మంజూరుతో సరిపెట్టకుండా, వాటి ద్వారా ఆదాయ వనరులు పెరిగేలా, కుటుంబాలు ఆర్థికంగా బలోపేతం అయ్యేలా నిరంతర మార్గదర్శకత్వం అందించాలన్నారు. స్థానిక కలెక్టరేట్ పీజీఆర్ఎస్ సమావేశ మందిరంలో నిర్వహించిన తూర్పుగోదావరి, కాకినాడ జిల్లాల డీఆర్డీఏ సిబ్బంది సమీక్షా సమావేశంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కమ్యూనిటీ కోఆర్డినేటర్లు , అసిస్టెంట్ ప్రాజెక్టు మేనేజర్లు , జిల్లా ప్రాజెక్టు మేనేజర్లు తదితరులతో వివిధ ప్రాజెక్టుల పురోగతిపై సమీక్ష నిర్వహించారు. గత ఆర్థిక సంవత్సరంలో సాధించిన ప్రగతి, ఏసీఎల్పీ సర్వే ప్రక్రియ, జీవనోపాధి ని పెంపొందించే విధంగా సర్వే నిర్వహించాలని సూచించారు. ప్రతి గ్రామ సంఘం నుంచి కనీసం 20 మంది మహిళా పారిశ్రామికవేత్తలను తీర్చిదిద్దే లక్ష్యంతో కార్యాచరణ రూపొందించాలని ఆమె తెలిపారు. వ్యవసాయం, పశుసంవర్ధక రంగం, ఆహార ప్రాసెసింగ్, గ్రామీణ సూక్ష్మ పరిశ్రమలు, సేవారంగం తదితర విభాగాల్లో మహిళలను ప్రోత్సహించి ఆదాయ వనరులు పెంచే పనులకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. మహిళలు స్వయం ఉపాధి రంగాల్లో రాణించేలా శిక్షణలు, సాంకేతిక పరిజ్ఞానం, మార్కెటింగ్ అవకాశాలు కల్పించాలన్నారు.

వ్యవసాయ రంగంలో రైతుల పెట్టుబడి వ్యయాలను తగ్గించేందుకు కమ్యూనిటీ హైర్ సెంటర్లు కీలక పాత్ర పోషించాలన్నారు. వ్యవసాయ యంత్రాలు, పరికరాలను రైతులకు అద్దె ప్రాతిపదికన అందించడం ద్వారా సాగు ఖర్చులు తగ్గడంతో పాటు గ్రామీణ సంఘాలకు అదనపు ఆదాయం సమకూరేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రకృతి వ్యవసాయ విధానాలను విస్తృతంగా ప్రోత్సహించి రైతుల ఆదాయం పెంపొందించేందుకు గ్రామస్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు. మహిళా సంఘాల ఆర్థిక బలోపేతానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న ముద్రా రుణాలు, బ్యాంకు లింకేజీ లు, జీవనోపాధి ప్రాజెక్టులు, సూక్ష్మ వ్యాపార ప్రోత్సాహక పథకాలను సమర్థవంతంగా వినియోగించుకోవాలని ఆమె సూచించారు. రుణాలు ఆదాయాన్ని సృష్టించే వ్యాపారాలుగా మారి కుటుంబాల జీవన ప్రమాణాలను మెరుగుపరచేలా క్షేత్రస్థాయిలో నిరంతర పర్యవేక్షణ అవసరమన్నారు. సాంఘిక సంక్షేమ శాఖ, మహిళా, శిశు సంక్షేమ శాఖ, వ్యవసాయ శాఖ, పశుసంవర్ధక శాఖలతో సమన్వయం పెంచుకుని సమగ్ర అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేయాలని సూచించారు. గ్రామ సంఘాలు, గ్రామ , మండల సమాఖ్యల ద్వారా మహిళల ఆర్థిక, సామాజిక, విద్యా సాధికారతకు ప్రాధాన్యత ఇవ్వాలని చెప్పారు.

క్షేత్రస్థాయిలో అమలు చేస్తున్న కార్యాచరణ ప్రణాళికలు, గ్రామీణ కుటుంబాల జీవనోపాధి వివరాలను ప్రజెంటేషన్ ద్వారా వివరించారు.

గ్రామీణ మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దడంలో సెర్ప్ సిబ్బంది లక్ష్య సాధనలో అంకితభావంతో పనిచేయాలని ఆమె పిలుపునిచ్చారు. జిల్లా జాయింట్ కలెక్టర్ వై. మేఘా స్వరూప్ సెర్ప్ సి ఈ వో కు స్వాగతం పలికారు. మహిళా సంఘాల ద్వారా గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసే దిశగా ప్రభుత్వం వినూత్న కార్యక్రమాలను అమలు చేస్తోందన్నారు. మహిళలకు ఆర్థిక సహాయం అందించడం , ఆర్థిక నిర్వహణ, వ్యాపార అభివృద్ధి, మార్కెటింగ్ నైపుణ్యాలపై అవగాహన కల్పించడం ద్వారా స్థిరమైన ఆదాయ వనరులు ఏర్పడేలా చర్యలు తీసుకోవాలన్నారు.

ఈ సమావేశంలో డీఆర్డీఏ ప్రాజెక్టు డైరెక్టర్ బి. నగేష్, జిల్లా సమైక్య అధ్యక్షురాలు, తూర్పుగోదావరి కాకినాడ జిల్లాల డీఆర్డీఏ అధికారులు, జిల్లా ప్రాజెక్టు మేనేజర్లు, అసిస్టెంట్ ప్రాజెక్టు మేనేజర్ల, కమ్యూనిటీ కోఆర్డినేటర్లు , వివిధ విభాగాల అధికారులు పాల్గొన్నారు.

# పెట్రోల్, గ్యాస్ భారం పై జూన్ 9న రాస్తారోకోలు



- **గోదావరి పుష్కరాల పై రోడ్ మ్యాప్ విడదల చేయాలి**
- **మీడియా సమావేశంలో సిపిఐ సిపిఎం నేతలు**

**రాజమహేంద్రవరం, పెన్ పవర్ జూన్ 2:** పెట్రోలు, డీజిల్ ధరలు పెంచుతూ కేంద్రం ప్రజలపై భారాలు మోపడాన్నీ వ్యతిరేకిస్తూ జూన్ 9న రాష్ట్ర వ్యాప్తంగా రాస్తారోకోలు నిర్వహించనున్నట్లు సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు తాటిపాక మధు, సీపీఎం జిల్లా కార్యదర్శి టి అరుణ్ లు తెలిపారు. మంగళవారం స్థానిక సీపీఐ కార్యాలయంలో మీడియా సమావేశంలో వామపక్ష నేతలు మాట్లాడారు. తాటిపాక మధు మాట్లాడుతూ ప్రతిపక్ష నాయకులపై కేంద్ర విచారణా సంస్థలను ప్రయోగించి అప్రజాస్వామిక విధానాలను అమలు చేస్తున్నారని ఆరోపించారు. దేశంలో నిరంకుశ చర్యలు, పౌరహక్కులు, ప్రజాస్వామ్యంపై దాడి జరుగుతోందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం పెట్రోలు, డీజిల్ ధరలను నాలుగుసార్లు పెంచడాన్ని తీవ్రంగా ఖండించారు. జూన్ 1 నుండి 7 తేదీ వరకూ రాష్ట్ర వ్యాప్తంగా కరపత్రాల పంపిణీ, సమావేశాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. కేజీ బేసిన్ గ్యాస్ సాధన కోసం పాశర్లపూడి ప్రాంతంలో వామపక్షాలు జూన్ మొదటివారంలో పర్యటిస్తాయ న్నారు. రానున్న గోదావరి పుష్కరాల పై ప్రభుత్వం రోడ్ మ్యాప్ విడుదల చేయాలని కోరారు. సీపీఎం జిల్లా కార్యదర్శి టి అరుణ్ మాట్లాడుతూ పెట్రోలు ధరల్లో 54 రూపాయలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పన్నులే ఉన్నాయని, ధరలు పెరిగితే పన్నులు తగ్గించుకుని ప్రజలపై భారాలు పడకుండా చూడాల్సిన ప్రభుత్వం చిత్తశుద్ధి చూపడం లేదన్నారు. కేజి బేసిన్ లో ఉత్పత్తి అయ్యే చమురు, గ్యాస్‌లో 50 శాతం రాష్ట్రానికి కేటాయించాలని కోరారు. రష్యా, ఇరాన్ ల నుండి అయిల్ కొనుగోలు కొనసాగించాలని, కమర్షియల్ గ్యాస్‌ను పాత ధరలకే ఇవ్వాలని అరుణ్ డిమాండు చేశారు. కాజ దగ్గర బయటపడ్డ గ్యాస్, అయిల్‌ను ప్రభుత్వమే నిర్వహించాలని కోరారు. కేరళం మాజీ సిఎం పినరయి విజయన్‌పై దాడి వెనుక కేంద్రం కుట్ర ఉందని అరుణ్ వెల్లడించారు. సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి కె రాంబాబు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ సంస్థలను జేబు సంస్థలుగా ప్రతిపక్ష నేతలపై దాడులకు ఉసిగొల్పుతున్నారన్నారు. యువత విధానాలపై కేంద్రం పై ఉన్న ఆగ్రహంతో వ్యంగ్యాస్త్రంగా కాక్రోచ్ జనతాపార్టీ సోషల్ మీడియాలో ట్రెండ్ అవుతోందని తెలిపారు. సీపీఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఎస్ కిరణ్ కుమార్ మాట్లాడుతూ అవినీతిపరులు బిజెపిలో చేరితే పునీతులని ఆరోపించారు. .

సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ నాయకులు కె జోజి మాట్లాడుతూ ధరల పెరుగుదలతో చిరువ్యాపారులు, ఆటో కార్మికులు ఉపాధి కోల్పోతున్నారన్నారు.

ఈ సమావేశంలో సీపీఐ నగర కార్యదర్శి వి కొండలరావు, సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బి పవన్, జువ్వల రాంబాబు , జిల్లా కమిటీ సభ్యులు బి పూర్ణిమ రాజు, ఎస్ ఎస్ మూర్తి, సీపీఐ ఎంఎల్ కె అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వ పాలన తీరుపై నిరసన



**సీతానగరం, పెన్ పవర్, జూన్ 02:**రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో గల మండలాల్లో వైఎస్ ఆర్సీపి పార్టీ ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వ పాలన తీరు పై వెన్నుపోటు రెండేళ్లు అంటూ నిరసన చేపడుతున్నట్లు రాష్ట్ర వాలంటీర్ వింగ్ జాయింట్ సెక్రెటరీ పెద్దపాటి రమేష్ బాబు (డాక్టర్ బాబు) అన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ బాబు మాట్లాడుతూ రాజానగరం మాజీ ఎమ్మెల్యే జక్కంపూడి రాజా ఆదేశాల మేరకు గడిచిన రెండేళ్ల కూటమి ప్రభుత్వపాలనలో ఇచ్చిన ఏ ఒక్క హామీని అమలు చేయకుండా ప్రజలను మభ్యపెడుతూ అమలు కాని హామీలు ఇస్తామని వెన్నుపోటు పొడిచింది అని అన్నారు. వెన్నుపోటుకు రెండేళ్లు పేరుతో జూన్ నెల ఒకటవ తేదీ నుంచి 12వ తేదీ వరకు వివిధ దశలో నిరసన కార్యక్రమాలు నిర్వహించాలని పార్టీ అధిష్టానం ఆదేశించడం జరిగిందని ఆయన అన్నారు. దీనిలో భాగంగా జూన్ 4వ తేదీ ఉదయం 9 గంటల నుంచి సీతానగరం మండలంలోని సీతానగరం బస్టాండ్ సెంటర్లో టిడిపి మేనిఫెస్టో సూపర్ సిక్స్ హామీలు, బాండ్లను దగ్ధం చేసి నిరసన చేపట్టడం జరుగుతుందని తెలిపారు. కావున గ్రామ మండల స్థాయిలో వివిధ పదవుల్లో ఉన్న నాయకులు పార్టీ నాయకులు కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున తరలివచ్చి నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh. Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh.
Editor: G.APPARAO, Mobile : 9059465965, RNI : APTEL/2014/58046, e-mail:penpower9@gmail.com